సాక్షి 24|7
శ్రీకాకుళం బుధవారం 30-8-2017

శాంతించినది



కిమ్మి వద్ద నాగావళి నదిలో నిర్మాణంలో ఉన్న వంతెనను తాకుతూ నిలకడగా ఉన్న నీటి ప్రవాహం

- నాగావళిలో తగ్గిన నీటి ప్రవాహం
- తోటపల్లి వద్ద సాధారణ స్థాయికి చేరిన నీటిమట్టం
- ఊపిరి పీల్చుకున్న యంత్రాంగం

వీరఘట్టం: తోటపల్లి ప్రాజెక్టు వద్ద సోమవారం నాగావళి నదిలో పోటెత్తిన వరదనీరు మంగళవారం తెల్లవారు జామునుంచి తగ్గుతూ వచ్చింది. క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో నాగావళికి వరద పోటు తగ్గడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఎటువంటి నష్టం వాటిల్లలేదని వీరఘట్టం తహసీల్దార్ ఎం.వి.రమణ చెప్పారు. మంగళవారం నాగావళి నదీ తీర ప్రాంతాలైన పనసనందివాడ, చిదిమి, పాలమెట్ట, కిమ్మి,కడకెల్ల గ్రామాల వద్ద నాగావళి నదిలో నీటి ప్రవాహాన్ని ఆయన పరిశీలించారు. సోమవారం రాత్రంతా పోలీస్, రెవెన్యూ సిబ్బంది

- మిగతా 2లో

వంశ'ధార' పెరిగింది..!

- 22 గేట్ల ద్వారా నీటిని విడిచి పెట్టిన వైనం
- అప్రమత్తమైన అధికారులు

హిరమండలం:

వంశధార నదిలో నీటి ప్రవాహం మంగళవారం పెరిగింది. క్యాచ్‌మెంట్ ఏరియా ఒడిశాతోపాటు నదీ పరివాహక ప్రాంతాల్లో వర్షాలు పడటంతో గొట్టా బ్యారేజీలోకి భారీగా వరద వచ్చి చేరింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రస్తుతం జలాశయంలో 37.70 మీటర్ల నీటి నిలువ ఉన్నట్టు అధికారులు

- మిగతా 2లో



గొట్టా బ్యారేజీ వద్ద దిగువకు విడిచిపెడుతున్న నీరు

అడ్డంగా దొరికాడు..!



వీఆర్వో ఆనందరావు

- ఏసీబీకి చిక్కిన హిరమండలం వీఆర్వో
- రూ.10 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

అత్యాశకు పోయిన వీఆర్వో పట్టాదారు పాసుపుస్తకం కోసం రైతు నుంచి లంచం డిమాండ్ చేశాడు. రూ. పది వేలు ఇచ్చుకుంటే గాని పని జరగదని తెగేసి చెప్పేశాడు. దీంతో చేసిదిలేక రైతు సరేనన్నాడు. తరువాత ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారిచ్చిన సలహా మేరకు వీఆర్వోకు డబ్బులు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. ఈ సంఘటన మండల కేంద్రం హిరమండలంలో మంగళవారం చోటు చేసుకోగా.. వీఆర్వో ఎన్.ఆనందరావును ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

హిరమండలం:

పట్టాదారు పాసు పుస్తకం కోసం లంచం తీసుకుంటూ హిరమండలం గ్రామ రెవెన్యూ అధికారి ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుపడ్డారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించి ఏసీబీ డీఎస్పీ కరణం రాజేంద్ర తెలిపిన

- మిగతా 2లో

ప్రాణం తీసిన పాలకుల నిర్లక్ష్యం

- సకాలంలో వైద్యం అందక మహిళ మృతి
- బురద రోడ్డు వల్ల కొండకుంకాం గ్రామానికి చేరుకోలేని 108 వాహనం

3లో

జల దిగ్బంధం

- నీట మునిగిన వేలాది ఎకరాల వరి పంట

7లో

అల్పపీడనం

- జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలు

8,9లో

బెంగతో ఉన్నారు



నేను స్వగ్రామానికి వచ్చేస్తున్నట్లు టీవీలో వార్తను చూసి మా కుటుంబం ఎంతో సంతోషించింది. నాతో పాటు 18 మంది సౌదీలోనే ఉన్నాం. ఇక్కడ పని లేకుండా పస్తులు ఉండాల్సిన పరిస్థితి. మా దగ్గరకు ఎవరెవరో వచ్చి బెదిరిస్తున్నారు. ప్రస్తుతం మా వద్ద డబ్బులు కూడా లేవు. ఇబ్బందులు పడుతున్నాం. ఇంటివద్ద మా గురించి కుటుంబ సభ్యులు బెంగతో ఉన్నారు. ప్రభుత్వం స్పంది చర్యలు తీసుకుంటే స్వదేశానికి వచ్చేస్తాం.

- దుంప బైరాగి, బాధితుడు, తేలుకుంచి,ఇచ్ఛాపురం

పనుల్లేక పస్తులుంటున్నాం!



ఫోన్‌లో 'సాక్షి' తో సౌదీ బాధితులు



ఇచ్ఛాపురం రూరల్: పరాయి దేశంలో పనుల్లేక నెలల తరబడి పస్తులతో కాలాన్ని వెల్లదీస్తున్నామని బతుకు తెరువు కోసం సౌదీ అరేబియా వెళ్లిన జిల్లాకు చెందిన వలస కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం 'సాక్షి'తో ఫోన్‌లో పలువురు మాట్లాడారు. ఇచ్ఛాపురం ప్రాంతానికి చెందిన సుమారు 18 మంది సౌదీ బాధితులు మంగళవారం అక్కడ నుంచి స్వదేశానికి చేరుకున్నట్లు ఓ టీవీ చానల్‌లో (సాక్షి కాదు) స్క్రోలింగ్ వచ్చింది. దీన్ని చూసిన బాధిత కుటుంబాలు, బంధువులు ఆనందం

- మిగతా 2లో

వంశ'ధార' పెరిగింది..!

▸మొదటిపేజీ తరువాయి

తెలిపారు. 33,602 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుంది. దీంతో పాటు మహేంద్రతనయ నుంచి కూడా నీరు వచ్చి చేరుతుండడంతో అధికారులు మంగళవారం రాత్రి 22 గేట్లను ఎత్తి 33,602 క్యూసెక్కుల నీటిని వంశధార నదిలోకి విడిచి పెడుతున్నారు. అయితే బ్యారేజీ పరిధిలోని కుడి, ఎడమ కాలువలకు నీరు విడిచి పెట్టకుండా గేట్లు దించామని డీఈ ప్రభాకర్ తెలిపారు. క్యాచ్‌మెంట్ ఏరియా ఒడిశాలో వర్షాలు తగ్గుముఖం పట్టాయన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియాలో మంగళవారం రాత్రి 8 గంటల వరకూ 4.6 మిల్లిమిటర్లు మాత్రమే వర్షపాతం నమోదైందన్నారు.

నీట మునిగిన పంట పొలాలు



దుర్భలాపురం వద్ద నీట మునిగిన పంటపొలాలు



నీటమునిగిన పంటపొలాలను పరిశీలిస్తున్న ఏవో గాయత్రి

గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వాగులు పొంగి ప్రవహించాయి.

దీంతో హిరమండలం మండలంలోని పలు గ్రామాల్లో పంటపొలాలు నీట మునిగాయి. సుమారు 1160 ఎకరాల్లో పంటపొలాలు నీట మునిగినట్లు హిరమండలం మండల వ్యవసాయ శాఖాధికారిణి ఎస్.గాయత్రి తెలిపారు. కొమనాపల్లిలో 300, గులుమూరులో 170, కొండరాగొలులో 120, దుర్భలాపురంలో 60, చొర్లంగిలో 80, తుంగతంపరలో 30,అంబావల్లిలో 50, కల్లటలో 40, తంపలో 150, పిండ్రువాడలో 80, ఎం.అలవలంగిలో 30 , రెల్లి వలసలో 50 ఎకరాలు నీట మునిగాయని అధికారులు తెలిపారు. నీట మునిగిన పంటపొలాలను ఏవో ఎస్.గాయత్రి పరిశీలించారు.

రైలు ఢీకొని శ్రీకాకుళం వాసి మృతి



రమేష్ మృతదేహం

తుని రూరల్ : తుని, పాయకరావుపేటల మధ్య తాండవ నదిపై ఉన్న రైల్వే బ్రిడ్జిపై రైలు ఢీకొని రమేష్ (35) అనే వ్యక్తి మృతి చెందినట్టు జీఆర్‌పీ ఎస్సై రోహిణీపతి తెలిపారు. పాత పేపర్లు, ప్లాస్టిక్ సీసాలు సేకరించి జీవనం సాగించే రమేష్ మంగళవారం సాయంత్రం బ్రిడ్జిపై నడుస్తుండగా షాలీమార్ ఎక్స్‌ప్రెస్ ఢీకొందన్నారు. దీంతో అక్కడిక్కడే మృతి చెందాడన్నారు. రమేష్ శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు.

అడ్డంగా దొరికాడు..!

▸మొదటిపేజీ తరువాయి

వివరాల ప్రకారం.. హిరమండలం గ్రామానికి చెందిన రైతు లాడి శ్రీకృష్ణ ఇటీవల 53 సెంట్లు భూమిని వేరే వారి నుంచి కొనుగోలు చేశాడు. ఇందుకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకం కోసం వీఆర్వో ఎన్.ఆనందరావును సుమారు నెల రోజుల కిందట ఆశ్రయించాడు. అప్పటి నుంచి కార్యాలయానికి వెళ్తున్నా వీఆర్వో సాకులు చూపుతూ రైతును తిప్పుతున్నాడు తప్పితే పని చేయడం లేదు. పాసుపుస్తకం కావలంటే పది వేల రూపాయలు కావాలని లంచం డిమాండ్ చేశాడు. సరే నన్న రైతు శ్రీకృష్ణ శ్రీకాకుళంలోని ఏసీబీ డీఎస్పీ కరణం రాజేంద్రను ఆశ్రయించాడు. వారిచ్చిన పది వేల రూపాయలను హిరమండలంలోని వీఆర్వో వ్యక్తిగత కార్యాలంలో ఉన్న ఆనందరావుకు మంగళవారం అందజేస్తుండగా దాడి చేసి పట్టుకున్నామని ఏసీబీ డీఎస్పీ రాజేంద్ర చెప్పారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి ఏసీబీ అధికారులు వెళ్లి తహసీల్దార్ ఎం.కాళీప్రసాద్, ఆర్ఐ గౌరీశంకర్‌రావు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. రీఆర్వోపై కేసు నమోదు చేసి విశాఖ ఏసీబీ కోర్టుకు తరలిస్తామని అవినీతి నిరోధకశాఖ డీఎస్పీ తెలిపారు. ప్రభుత్వ శాఖలో అవినీతి జరిగితే వెంటనే సంప్రదించాలన్నారు. అధికారులు లంచం డిమాండ్ చేస్తే నిర్భయంగా తమ దృష్టికి తేవాలని కోరారు. ఈయనతో పాటు సీఐలు శ్రీనివాసరావు, రమేష్‌లు ఉన్నారు.



ఏసీబీ అధికారులను ఆశ్రయించిన రైతు శ్రీకృష్ణ(సర్కిల్‌లో ఉన్న వ్యక్తి), పక్కన ఏసీబీ డీఎస్పీ రాజేంద్ర

రెవెన్యూ శాఖలో కలకలం



ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్న నగదు

గతంలో ఎప్పుడు లేని విధంగా ఏసీబీ దాడులతో స్థానిక రెవెన్యూ శాఖలో కలకలం చొటుచేసుకుంది. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో ఏసీబీ దాడులు జరగలేదు. వంశధార రిజర్వాయర్ నిర్మాణం తరువాత మండల కేంద్రంలో భూముల ధరలు అమాంతం పెరిగాయి. దీంతో చాలామంది పంట భూములు, ఇళ్ల స్థలాలు కొనుగోలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో భూముల క్రయవిక్రయాలు కూడా పెరిగాయి. దీంతో కొంతమంది రెవెన్యూ ఉద్యోగులు సొమ్ముకు ఆశపడి లంచాలు డిమాండ్ చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

పనుల్లేక పస్తులుంటున్నాం!

▸మొదటిపేజీ తరువాయి

వ్యక్తం చేశారు. అయితే అది వాస్తవం కాదని తేలింది. వలస వెళ్లిన వారితో వారి కుటుంబీకులు ఫోన్‌లో సంప్రదించగా, అక్కడే తాము నరకయాతన అనుభవిస్తున్నామని, ఎవరో కావాలనే తాము స్వదేశానికి వచ్చినట్లు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వారి కుటుంబీకులు నిస్పృహకు గురయ్యారు. తమవారు సౌదీలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి.

ఆందోళనగా ఉంది



ఇక్కడ పనిచేయడం కష్టతంగా ఉంది. పనిచేయలేకపోతున్నాం. ఇప్పటికే రోజుల తరబడి నిద్రాహారాలు మాని రోడ్లపై ఉన్నాం. ఇంటిల్లపాధి ఆందోళన చెందుతున్నారు. తాము ఎప్పుడు ఇంటికి వస్తామా అని కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. మమ్మల్ని స్వదేశానికి తీసుకువచ్చే ఏర్పాట్లు చేయాలి.

– కిలుగు రామారావు రెడ్డి, సౌదీ బాధితుడు, ఇచ్ఛాపురం మన్సిపాలిటీ

నా భర్తను రప్పించండి



నాభర్త ఆరు నెలల క్రితం సౌదీ వెళ్లి ఇబ్బందులు పడుతున్నట్లు ఫోన్‌లో చెబుతున్నాడు. ఇప్పటికే మేమంతా స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్, తహసీల్దార్‌ను కలిసి సమస్య వివరించాం. ఇంతవరకు ఎవ్వరూ పట్టించుకోలేదు. నాభర్త వచ్చేస్తున్నట్లు కొంత మంది బంధువులు టీవీ చూసి నాకు ఫోన్ చేశారు. మా కుటుంబం అంతా ఎంతో సంతోషించాం. సాయంత్రం మా ఆయనకు ఫోన్ చేస్తే సౌదీలోనే ఉన్నామంటూ చెప్పారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నా భర్తను ఇంటికి చేర్పించండి.

– దుంప రాజేశ్వరి, బాధితుడు దుంప బైరాగి భార్య, తేలుకుంచి

శాంతించిన'నది'

▸మొదటిపేజీ తరువాయి

తీర ప్రాంతాల్లో గస్తీ కాయడంతో ఎటువంటి నష్టం జరగలేదన్నారు. అలాగే సోమవారం ఉద్ధృతంగా ప్రవహించిన వట్టిగెడ్డలో కూడా నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది.

అర్ధరాత్రి నుంచి తగ్గుముఖం

తోటపల్లి ప్రాజెక్టు వద్ద పోటెత్తిన నాగావళి సోమవారం అర్ధరాత్రి నుంచి తగ్గుముఖం పడుతూ వచ్చింది. అర్ధరాత్రి 12 గంటలకు 10 వేల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉన్న నాగావళి నీటి ప్రవాహం మంగళవారం తెల్లవారు జామున మూడు గంటలకు 5 వేలకు తగ్గింది. ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఇన్‌ఫ్లో 8,500 క్యూసెక్కులకు తగ్గడంతో నదిలోకి 3,489 క్యూసెక్కుల నీటిని విడిచిపెట్టారు. నీటి ప్రవాహం తగ్గడంతో ప్రాజెక్టు అధికారులు నాలుగు గేట్లను మూసివేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఇన్‌ఫ్లో 9,500 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి చేరగా నాలుగు గేట్ల ద్వారా 5,610 క్యూసెక్కుల నీటిని నదిలోకి విడిచిపెట్టారు. గరిష్ట స్థాయి 105 మీటర్లు కాగా ప్రస్తుతం తోటపల్లి ప్రాజెక్టులో 103.85 మీటర్లు ఉందని ప్రాజెక్టు జేఈ పి.శ్రీనివాసరావు 'సాక్షి'కి తెలిపారు.

పడవ ప్రయాణాలు చేయొద్దు

ప్రస్తుతం తోటపల్లి ప్రాజెక్టు నుంచి కొద్దిపాటి నీటిని విడిచిపెడుతున్నప్పటికీ సమీపంలోని గెడ్డల్లో, వాగుల్లో ఉన్న వరదనీరు నదిలోకి చేరుతుండడంతో ప్రవాహం ఎక్కువగానే ఉందని తహసీల్దార్ ఎం.వి.రమణ అన్నారు. అందుచే కడకెల్ల, కిమ్మి, పాలమెట్ట నదీ తీరాల్లో నాటు పడవ ప్రయాణాలు చేయవద్దని ప్రజలకు సూచించారు.



మంగళవారం సాయంత్రం తోటపల్లి ప్రాజెక్టు నుంచి నదిలో పరవళ్లు తొక్కుతున్న నీటి ప్రవాహం

ప్రాణం తీసిన పాలకుల నిర్లక్ష్యం



పాలకుల నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. రహదారి నిర్మించాలని ఎన్నాళ్లగానో గోడు వెల్లబోసుకుంటున్న కొండకుంకాం గ్రామస్తుల మాటలను అధికారులు, ప్రజాప్రతినిధులు పెడచెవిన పెట్టారు. ఫలితంగా గ్రామానికి చెందిన ఓ మహిళకు సకాలంలో వైద్యసేవలు అందలేదు. తీవ్ర ప్రయాసలకు ఓర్చి ఆస్పత్రికి తీసుకెళ్లినా అప్పటికే సమయం మించిపోవడంతో మృత్యువాతపడింది.

- సకాలంలో వైద్యం అందక మహిళ మృతి
- బురద రోడ్డు వల్ల కొండకుంకాం గ్రామానికి చేరుకోలేని 108 వాహనం
- గుర్రాలపాలేం వరకూ ఆటోలో తీసుకువెళ్లి అక్కడ నుంచి 108లో రిమ్స్‌కు తరలింపు
- అప్పటికే మహిళ మృత్యువాత



చిన్నమ్మడు మృతదేహంతో వచ్చిన అంబులెన్సును బురద రోడ్డులో తోసుకువెళుతున్న గ్రామస్తులు, (ఇన్‌సెట్లో)చిన్నమ్మడు మృతదేహం

లావేరు: మండలంలోని కొండకుంకాం గ్రామానికి చెందిన పెరుమాళ్ల చిన్నమ్మడు(53) మంగళవారం ఉదయం తీవ్ర అస్వస్థతకు గురైంది. వెంటనే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు 108 అంబులెన్సుకు ఫోన్ చేశారు. దీనిపై సిబ్బంది స్పందిస్తూ కొండకుంకాం గ్రామానికి వెళ్లే రోడ్డు బురదమయంగా ఉంటుందని, 108 వాహనం రావడం సాధ్యం కాదని, గుర్రాలపాలేం వరకూ వస్తామని, అక్కడకు రోగిని తీసుకురావాలని చెప్పారు. దీంతో మహిళ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చిన్నమ్మడును ఆటోలో అతికష్టమ్మీద గుర్రాలపాలేం వరకూ తీసుకువెళ్లి అక్కడ నుంచి 108 వాహనంలో శ్రీకాకుళం రిమ్స్‌కు తీసుకువెళ్లారు. అయితే అప్పటికే చాలా సమయం కావడం, వైద్యసేవలు అందకపోవడంతో కొద్దిసేపటికే చిన్నమ్మడు మృతి చెందిందని గ్రామస్తుడు పి.రమణ చెప్పాడు. చిన్నమ్మడు మృతదేహాన్ని వేరే అంబులెన్సులో కొండకుంకాం గ్రామానికి తీసుకువచ్చారు. అక్కడ బురదలో కూరుకుపోవడంతో గ్రామస్తులంతా నెట్టుకు రావాల్సి వచ్చింది. మృతురాలికు భర్త, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్నమ్మడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

అధ్వాన రోడ్డు వల్లే..

కొండకుంకాం గ్రామానికి మట్టి రోడ్డు మాత్రమే ఉందని, కొద్దిపాటి వర్షమొచ్చినా బురదమయమవుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. రాకపోకలకు నిత్యం నరకయాతను అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు వేయాలని అధికారులు, పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని వాపోయారు. పాలకుల నిర్లక్ష్యం, అధ్వాన రహదారి వల్లే చిన్నమ్మడు మృతి చెందిందని మండిపడ్డారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

సీతంపేట/కొత్తూరు: సీతంపేట ఏజెన్సీలోని మెట్టుగూడ జలపాతం వద్ద మూడు రోజుల క్రితం ప్రమాదవశాత్తు పడిపోయి గాయాలపాలైన బిడ్డిక మోజేషు(17) అనే గిరిజన విద్యార్థి మంగళవారం విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. హిరమండలం మండలం మన్‌మాన్‌గూడకు చెందిన మోజేషు కొత్తూరు మండలం లబ్బ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. వినాయక చవితి సెలవు సందర్భంగా ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు శనివారం పాఠశాలకు రాకుండా సీతంపేట మెట్టుగూడ జలపాతం వద్దకు వెళ్లినట్టు, అక్కడ జారిపడటంతో గాయపడ్డాడని హెచ్ఎం విఠల్‌మోహన్ తెలిపారు. వెంటనే సీతంపేట పీహెచ్‌సీకి తరలించగా అక్కడి నుంచి పాలకొండ ఏరియా ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అనంతరం విశాఖ కేజీహెచ్‌కు తరలించగా అక్కడ మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కె.రాము తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కవిటి: మండలంలోని కొజ్జీరియా జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని, మతిస్థిమితం లేని మహిళ మృతి చెందింది. వీఆర్ఓ సోమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్‌సీ సింహాచలం కేసు నమోదు చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో వివరాలు తెలియలేదని పోలీసులు చెబుతున్నారు. మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఈ ప్రాంతంలో మతిస్థిమితం కోల్పోయి కొన్ని రోజులుగా ఓ సంచరిస్తూ ఉందని పోలీసులకు తెలిపారు. ఈ ప్రమాదంలో మృతదేహం గుర్తు పట్టలేనంతగా నుజ్జునుజ్జుగా మారింది.

సివిల్ కేసులకు ప్రాధాన్యం

- సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్
- వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ



లోక్ అదాలత్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం పాతబస్టాండ్: సెప్టెంబర్ 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడ్డ ఇతర కేసులతోపాటు సివిల్ కేసులకు అధిక ప్రాధాన్యమివ్వాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు వి.బి.నిర్మలాగీతాంబ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్మలా గీతాంబ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారంలో జిల్లా రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉందన్నారు. ఇందుకు సహకరిస్తున్న న్యాయమూర్తులను, న్యాయవాదులను అభినందించారు. జూలైలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 658 పెండింగ్ కేసులు, 182 ప్రీ–లిటిగేషన్ కేసులు, 1805 పెట్టీ పరిష్కరించినట్లు వివరించారు. వచ్చే నెలలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌కు ఇప్పటి వరకు 1,456 కేసులు రాజీపడేందుకు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. భూసేకరణ కేసులు కూడా రాజీమార్గం ద్వారా పరిష్కరించేందుకు సుమారు 15 బెంచ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. క్రిమినల్, సెక్షన్–138 నెగోషియబుల్ ఇనుస్ట్రుమెంట్స్ యాక్ట్, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్, ఫ్యామిలీ కోర్టు, లేబర్, బ్యాంకు, రెవెన్యూ, సర్వీస్‌మేటర్స్ తదితర కేసులతోపాటు పెండింగ్ కేసులను కూడా పరిష్కరించనున్నట్లు చెప్పారు. జిల్లా కోర్టు ఆవరణ, ఇతర కోర్టుల ఆవరణలో జరిగే ఈ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ అడిషినల్ డిస్ట్రిక్ట్ జడ్జి బి.గౌతమ్‌ప్రసాద్, థర్డ్ అడిషినల్ డిస్ట్రిక్ట్ జడ్జి కె.సుధామణి, ఫోర్త్ అడిషినల్ డిస్ట్రిక్ట్ జడ్జి వి.గోపాలకృష్ణారావు, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి పి.వి.ప్రసాదరావు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.సత్యనారాయణ, కార్యదర్శి కె.రాంబాబునాయుడు, పూర్వ కార్యదర్శి ఎం.శ్రీకాంత్, న్యాయమూర్తులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

అప్పలరాజు మృతదేహం లభ్యం

గార: జిల్లా కేంద్రంలోని లెప్రసీ కాలనీకి చెందిన దాసరి అప్పలరాజు(28) మృతదేహం శ్రీకూర్మం–మత్స్యలేశం తీరంలో మంగళవారం లభ్యమైంది. శ్రీకాకుళం రూరల్ మండలంలోని గనగళ్లవానిపేట బీచ్‌లో ఆదివారం స్నానానికి వెళ్లిన అప్పలరాజు గల్లంతయ్యాడు. రెండు రోజుల తర్వాత శ్రీకూర్మం తీరంలో మృతదేహం కనిపించడంతో స్థానిక మత్స్యకారులు వీఆర్ఓ అప్పలనాయుడుకు చెప్పగా ఆయన గార పోలీసులకు సమాచారం అందించారు. ఇటీవల అదృశ్యమైన అప్పలరాజుగా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.

జనావాసంలోకి జింక



పోలీసస్టేషన్ వద్ద ఉన్న జింక

టెక్కలి రూరల్: మండలంలోని అయోధ్యపురం పంచాయతీ సోంపురం గ్రామంలోకి జింక వచ్చింది. గ్రామ సమీపంలోని కొండల నుంచి కుక్కలు వెంబడించడంతో వచ్చిన జింకను గ్రామస్తులు పట్టుకొని టెక్కలి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ రాజేష్ తన బృందంతో వెళ్లి జింకను టెక్కలి పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చి వైద్యసేవలు అందించారు. అనంతరం అటవీ శాఖాధికారులకు అప్పగించారు.

సవరబొంతు సమీపంలో ఏనుగుల సంచారం



సవరబొంతు సమీపంలో సంచరిస్తున్న ఏనుగులు

సారవకోట: మండలంలోని సవరబొంతు సమీపంలో మంగళవారం ఏనుగులు సంచరించాయి. హిరమండలం మండలం సవితిసీధి సమీపంలోని పూలకొండ నుంచి రెండు ఏనుగులు సవరబొంతు వద్దకు వచ్చి తిరిగి వెళ్లిపోయినట్లు అటవీశాఖ పాతపట్నం రేంజర్ సోమశేఖర్ తెలిపారు. అయితే ఇక్కడ ఎటువంటి పంట, ఆస్థి నష్టం సంభవించలేదని చెప్పారు.

నారాయణపురంలో కుప్పకూలిన పూరిల్లు

మందస: ఉద్దాన ప్రాంతమైన నారాయణపురంలో మంగళవారం ఉదయం ఓ పూరిల్లు కుప్పకూలిపోయింది. గౌరకల దామోదరానికి చెందిన కమ్మల ఇల్లు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బాగా నానిపోయింది. మంగళవారం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ఘటనలో కుటుంబసభ్యులు త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. నిరుపేదలమైన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

అధిక వర్షాలకు దెబ్బతిన్న పూరిళు

సోంపేట: మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దామోదరపురంలో మల్లెన వరలక్ష్మి, బెంకిలి గ్రామంలో కోట సోమయ్యకు చెందిన పూరిళ్ల గోడలు కూలిపోయాయని ఇన్‌చార్జి తహసీల్దార్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఇళ్లను ఆర్ఐ రాజశేఖర్, వీఆర్‌ఏ కృష్ణదాసు పరిశీలించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

టెక్కలి రూరల్: మండలంలోని తిర్లంగి గ్రామానికి చెందిన వై.సురేష్ మంగళవారం ఆత్యహత్యయత్నానికి పాల్పడ్డాడు. సురేష్ తన కుటుంబంలో తలెత్తిన గొడవలతో మనస్తాపానికి గురై మద్యం బాటిల్లో ఎలుకల మందు కలిపి తాగాడు. అపస్మారక స్థితికి చేరుకున్న సురేష్‌ను 108 అంబులెన్సులో టెక్కలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం టెక్కలి పోలీసులకు సమాచారం అందించారు.

ఇటు వరద.. అటు ఆపద



రోగిని మంచంపై ఉంచి వరద నీటిని దాటి వస్తున్న గ్రామస్తులు

మెళియాపుట్టి మండలం గోకర్ణపురం గ్రామానికి వెళ్లే రహదారి జలమయం కావడంతో గ్రామస్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇక్కడి గెడ్డ పొంగి ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గ్రామానికి చెందిన వృద్ధుడు చిన్నికృష్ణ మంగళవారం తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. వైద్య సేవలు అందించేందుకు గ్రామస్తులంతా ఇలా రోగిని మంచంపై ఉంచి వరద నీటిని దాటుకుని వెళ్లారు. గెడ్డ ఎప్పుడు ఉద్ధృతంగా ప్రవహించినా ఇదే సమస్య ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- మెళియాపుట్టి

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

జిల్లా అధికారుల ఫోన్ నంబర్లు

కె.ధనుంజయరెడ్డి	కలెక్టర్	9849903786
చక్రధరబాబు	జాయింట్ కలెక్టర్	9490612828
సీఎం త్రివిక్రమవర్మ	ఎస్పీ	9440795800
వీబీ నిర్మలాగీతాంబ	జిల్లా జడ్జి	223810, 222406
పి.రజనీకాంతరావు	ఏజేసీ	9490612836
బి.కృష్ణ భారతి	డీఆర్ఓ	9490612829
ఎంవీ రాజు	ఏఓ,రిమ్స్	8978544266
డాక్టర్ రత్నకుమారి	అడిషనల్ డీఎంహెచ్ఓ, శ్రీకాకుళం	9849654064
డీవీ ప్రసాద్	ఏజీఎం, డీసీసీబీ, శ్రీకాకుళం	9160018914
ఎండీ వాసుదేవన్	ఏజీఎం,నాబార్డు, శ్రీకాకుళం	221379
కె.తిరుమలరావు	ఏఎస్పీ	9440795801
	అసిస్టెంట్ డైరెక్టర్, డీఎల్‌టీసీ,	9290175734
రూపేష్	అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్	7893653556
ఆర్‌వీఆర్ పట్నాయక్	ఏ సీ ఆఫ్ లేబర్, శ్రీకాకుళం	9492555041,
ఎం.రవీకిరణ్	ఏడీ అగ్రికల్చర్ (రెగ్యులర్)	8886614008
వి.జయరాజ్	ఏడీ పశుసంవర్ధకశాఖ, శ్రీకాకుళం.	9989932799
కె.రాజగోపాలరావు	ఏడీ పశుసంవర్ధకశాఖ, టెక్కలి.	9440348538
సీహెచ్ స్వామిరంగయ్య	ఏడీ ఏపీజీఎల్ఐ	9848780347
వై.లక్ష్మణరావు	ఏడీ, డిజబుల్ వెల్ఫేర్	9618404382
జీవీఎస్ వరప్రసాద్	ఏడీ, హ్యాండ్‌లూమ్స్	8008705681
ఎంఏ రహీం	ఏడీ, హార్టికల్చర్,	8374449986
వైవీ శ్యాంకుమార్	ఏడీ, మార్కెటింగ్	9505517215
కేఎల్‌వీ ప్రసాద్	ఏడీ, మైన్స్ టెక్కలి	9010268781
కె. సత్యారావు	ఏడీ,సెరీకల్చర్, శ్రీకాకుళం	9866699169
శ్యామలాదేవి	ఏసీ,దేవాదాయశాఖ	9491000669
జనార్ధన	సీఈఓ, డీసీసీబీ,	9160018939
వీవీఆర్‌ఎస్‌మూర్తి	సీఈఓ, సెట్‌శ్రీ,	9849909078
నగేష్	సీఈఓ, జిల్లా పరిషత్,	7674938699
టి. హనుమంతరావు	చైర్మన్, ఏపీజీవీబీ,	220731
పి.జగన్మోహనరావు	చైర్మన్, ఇండియన్ రెడ్‌క్రాస్	9440195900
ఎం.శివరామన్‌నాయకర్	చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్	9849901469
రాణిమోహన్	వాణిజ్యపన్నులశాఖ అధికారి,	9949992178
ఎస్.వెంకటరావు	సీపీఓ, ఐసీడీపీ,	8008922636
జగదీష్‌బాబు	డీఈ, రిమ్స్	9603434057
ఎంఎస్ శ్రీనివాసరావు	డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్	8886999995
కేయూపీ రమణి	డీఎం, మార్క్‌ఫెడ్	8978381831
షేక్ సలామ్	డీఎఫ్ఓ (సోషల్ ఫారెస్టరీ)	9440810123
లోహితాస్యుడు	డీఎఫ్ఓ(టెరిటోరియల్)	9440810037
పి.మహేశ్వరరావు	డీజీఎం, బీఎస్ఎన్ఎల్ (టెక్నికల్)	9490105199
బీఎల్ఎన్ ప్రసాద్	డైరెక్టర్, రిమ్స్, శ్రీకాకుళం-	9701501067
డీడీజీ ముల్లెర్	జిల్లా ఆడిట్ ఆఫీసర్	9848779541
వీరాస్వామి	జిల్లా ఆస్పత్రుల సమన్వయాధికారి	8008553350
బి.మల్లేశ్వరరావు	ఇంటర్మీడియెట్ ఆర్‌ఐవో	9440816001
బి.శ్రీనివాస్‌కుమార్	డీఎస్‌డీఓ	7680075375

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

- ఉచిత గదులు –3 ఖాళీ
- రూ.50 గదులు–7 ఖాళీ
- రూ.100 గదులు–25 ఖాళీ
- రూ.500 గదులు– 10 ఖాళీ

సేవలు

- సహస్రదీపాలంకరణ సేవ– 250 ఖాళీ
- వసంతోత్సవం–200ఖాళీ
- ఆర్జిత బ్రహ్మోత్సవం–230 ఖాళీ

బుధవారం ప్రత్యేక సేవ: సహస్రకలశాభిషేకం

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీసూర్య నారాయణస్వామికి బుధవారం తెల్లవారు జామున 4 గంటలకు సుప్రభాత సేవ. అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యపూజలు.
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్యప్రసాదం పంపిణీ.
- 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ. ● 8:30 నుంచి 11 గంటల వరకు అష్టోత్తర, శతనామ పూజలు.
- నవగ్రహ మండపంలో నవగ్రహాలకు నిత్యార్చనలతోపాటు జపధ్యానాలు, ప్రత్యేక పూజలు. ● స్వామివారి పరివార దేవతలైన మహాగణపతికి ప్రత్యేక పూజలు. ● మధ్యాహ్నం 12 గంటలకు నిత్యాన్నదానం. ● 12 గంటలకు మహారాజభోగం. ● 2 నుంచి 3:30 గంటల వరకు స్వామివారి పవళింపుసేవ. ● సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, మంగళహారతి.
- రాత్రి 7:30 గంటలకు ఏకాంతసేవ.
- 8 గంటలకు పవళింపు సేవ.

శ్రీముఖలింగం సమాచారం



- శ్రీముఖలింగేశ్వరునికి బుధవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం. ప్రత్యేక పూజలు ● మధ్యాహ్నం 12.30 గంటలకు రాజావారి అన్నభోగం.
- ఒంటి గంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం. ● 2 గంటల నుంచి సర్వదర్శనాలు
- సాయంత్రం 5.30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం.
- అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.
- రాత్రి 8.00 గంటలకు పవళింపు సేవ.

సింహాచలం సమాచారం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన
- ఉదయం 7 నుంచి దర్శనాలు ప్రారంభం ● ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం (దర్శనాలు నిలుపుదల) ● మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు ● మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం● మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు
- రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన ● రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు

గమనిక : రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం సమాచారం



- శ్రీకూర్మనాథాలయంలో బుధవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం ● మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం
- రాత్రి 7 గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం
- రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	30,430–00
బంగారం(22సి. 10గ్రా.)	28,300–00
వెండి (కిలో)	41,500–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 362.00
విజయనగరం	రూ. 366.00
శ్రీకాకుళం	రూ. 366.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹ 95	₹145	₹ 165

శ్రీకాకుళం వాతావరణం

గరిష్టం	కనిష్టం
30.5 °	25.0 °

నేడు : ఉదయం అనుకూలంగా ఉంటుంది. మోస్తరు వర్షం పడుతుంది. గాలులు వీస్తాయి. సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 28 డి. కనిష్టం: 23డి.

రేపు : ఉదయం వేడిగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. తేలికపాటి గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం: 31డి. కనిష్టం: 26డి.

శుక్రవారం: ఉదయం అనుకూలంగా ఉండవచ్చు. వర్షం పడవచ్చు. గాలులు వీయవచ్చు. సాయంత్రం నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం : 31డి. కనిష్టం : 25డి.

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టోటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

గార జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద వంట చేస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు



'మధ్యాహ్న' వంటకు గ్యాస్ కనెక్షన్లు

- వంట చేసే స్థలంపై స్పష్టత కరువు
- ఇప్పటికే గదులు లేక ఆరుబయట వంటలు
- మరోవైపు కేంద్రీయ వంటశాలలంటూ హడావుడి

గార:

విద్యారంగానికి సంబంధించి రోజుకో ప్రతిపాదన.. గంటకో ప్రకటనతో హడావుడి చేస్తున్న ప్రభుత్వం తాజాగా మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి సారించింది. ప్రతి పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయాలని ఆదేశించింది. అయితే చాలా పాఠశాలలకు వంటగదులు లేవు. కొన్నిచోట్ల ఉన్నా శిథిలావస్థకు చేరుకోవడం, ఇరుకుగా ఉండటంతో నిర్వాహకులు ఆరుబయటే వంటలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్యాస్‌తో వంటలు చేయడం ఎలా అని పలువురు నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు.

గ్యాస్ కనెక్షన్లు ఇలా...

ప్రభుత్వం ప్రతి పాఠశాలకు ఒక గ్యాస్ కనెక్షన్, రెండు సిలిండర్లు ఇవ్వనున్నట్లు సమాచారం. వీటికి పాఠశాల నిధుల నుంచి రూ.2500 తీసుకోవాలని ఆదేశించింది. అయితే విద్యార్థులు ఎక్కువగా ఉన్న ఏజెన్సీలు గ్యాస్ పొయ్యిలను అధిక ధరలకు కొనుక్కోవాల్సి వస్తోంది. పెద్ద పొయ్యిలు తీసుకోకపోతే వంట చేయడం కష్టం. గ్యాస్ తీసుకున్న తర్వాత సబ్సిడీ డబ్బులు ఎవరి అకౌంట్‌లో పడతాయో తెలియని పరిస్థితి. గ్యాస్ సిలిండర్ కొనుగోలు మాత్రం ఏజెన్సీ వంట బిల్లుల నుంచే తీసుకుంటారు. ఏదిఏమైనా వంటగ్యాస్ కనెక్షన్ల విషయమై గందరగోళంగా ఉందని నిర్వాహకులు చెబుతున్నారు.

కేంద్రీయ వంటశాలలు ఏమయ్యాయో..

మధ్యాహ్న భోజన పథకంలో కొత్త రకం విధానానికి విద్యాశాఖ తెరలేపింది. తొలుత వంట ఏజెన్సీల స్థానంలో కేంద్రీయ వంటశాలలు ఏర్పాటు చేసి వాహనాల ద్వారా భోజన సామగ్రిని పాఠశాలకు తరలించి విద్యార్థులకు అందించాలన్నది ప్రతిపాదన. దీంతో నాణ్యమైన ఆహారం దొరుకుతుందని ఉన్నతాధికారులు అంచనా వేశారు. అయితే వేడి వేడి భోజనం స్థానంలో ఎక్కడో వండిన భోజనాన్ని రవాణా చేసి ఇక్కడ తినిపించడం ఎంతవరకు వీలవుతుందో చెప్పలేని పరిస్థితి. దీని తర్వాత మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు గ్యాస్ కనెక్షన్లు అందించాలన్న ప్రతిపాదన పెట్టారు. దీనిపై విద్యాశాఖ మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అవగాహన కల్పించే పనిలో ఉన్నారు.

ఇదీ పరిస్థితి..

ప్రభుత్వ పాఠశాలల్లో కట్టెలతో వంట చేస్తున్న సమయంలో పొగ రావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాలు, గాలులు వీచే సమయంలో వంట చెరకు సమయానికి దొరకకపోవడంతో నిర్వాహకులు ఇబ్బందులు పడేవారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద గ్యాస్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గార మండలంలో 9 ఉన్నత, 15 ప్రాథమికోన్నత, 72 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 7596 మంది విద్యార్థులు రోజువారీ భోజనం చేస్తున్నారు. సుమారు 60 పాఠశాలలకు వంట గదులు లేవు. దీంతో నిర్వాహకులు ఆరుబయటే వంటలు చేస్తున్నారు. ఇలాంటి చోట్ల గ్యాస్‌తో వంట ఎక్కడ చేయాలన్న విషయమై అధికారుల వద్ద సమాధానం లేదు. గ్యాస్ కనెక్షన్లతో పాటు వంట గదులు నిర్మించాలని ఏజెన్సీ నిర్వాహకులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ముగిసిన ఉపవాస పండుగలు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని పురుభత్త బాలికల పాఠశాల సమీపంలోని క్రైస్తవ ఆరాధన కేంద్రంలో ఈ నెల 27 నుంచి జరుగుతున్న ఉపవాస పండుగలు మంగళవారంతో ముగిశాయి. రెవ.గోడి శామ్యూల్ ఆధ్వర్యంలో జరుగుతున్న పండుగల్లో అధికారి పి.చార్లెస్ జాకబ్, డి.ఎస్.వి.ఎస్.కుమార్‌లు ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు జోసఫ్ గోడి, కె.జయరాజ్, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

సంతోషిమాతకు పుష్పాలంకరణ

శ్రీకాకుళం సిటీ: పాతశ్రీకాకుళంలోని శ్రీసంతోషిమాత ఆలయంఠ అమ్మవారికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక సేవ, కుంకుమ పూజలు, ప్రత్యేక హోమాలు చేశారు. అనంతరం వెయ్యి నాగవల్లి పూలతో అలంకరించారు. శ్రీలితాపారాయణం, వేదపారాయణ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పుష్పాలంకరణలో అమ్మవారు

గారలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



కంట్రోల్ రూంలో అధికారులు

గార: మండలంలో అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గార తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. మండల రెవెన్యూ పరిశీలకుడు డి.రామకృష్ణ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తహసీల్దార్ ఆర్వేపల్లి సింహాచలం తెలిపారు. వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 08942–233210, 8500886539 నంబర్లకు సమాచారమివ్వాలన్నారు. సాయంత్రం నుంచి వంశధార నదిలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందన్నారు. నదీ తీర ప్రాంత గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీఆర్ఓలు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆయనతో పాటు ఏఎస్ఓ సూర్యనారాయణ, వై.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

అవగాహనతోనే ప్రవర్తనలో మార్పు



మాట్లాడుతున్న ప్రొఫెసర్ శోభ

గార: విద్యార్థి దశలో పూర్తి అవగాహనతోనే ప్రవర్తనలో మార్పు వస్తుందని గాయత్రీ కళాశాల సైకాలజీ ప్రొఫెసర్ బి.శోభ అన్నారు. మంగళవారం కళింగపట్నంలోని బుద్ధా పాఠశాలలో 'టీనేజీ బాలికలు– ప్రవర్తనలో మార్పు' అనే అంశంపై విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యుక్త వయసులో ఆకర్షణే తప్ప ఇంకేమీ ఉండదన్నారు. తల్లిదండ్రులు కోపగిస్తే మనస్తాపం చెందడం సరికాదన్నారు. టీవీ, మొబైల్ వంటి సాధనాలకు దూరంగా ఉండటం మంచిదన్నారు. సమావేశంలో కరస్పాండెంట్ బి.ఎర్రన్న, బత్తుల గోవింద, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ముంచెత్తిన వాన



రామచంద్రపురం వద్ద నీట మునిగిన వరి పంట

- పొలాలు జలమయం
- ఒక్క రాత్రిపూటే 5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

గార: మండలంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో పొలాలన్నీ జలమయమయ్యాయి. రాత్రి 10 గంటల తర్వాత ఏకధాటిగా 5 సెంటీమీటర్ల వర్షం కురవడంతో చెరువులు నిండిపోయాయి. రోడ్ల మీదుగా వర్షపు నీరు ప్రవహించింది. నారాయణపురం కాలువ, గొంటి గెడ్డలు పోటెత్తడంతో ఎక్కడికక్కడే నీరు నిలిచిపోయింది. సుమారు 3 వేల ఎకరాల్లో పంట నీటమునిగినట్లు అంచనా. శ్రీకూర్మం, వాడాడ, దీపావళి, సతివాడ తదితర ప్రాంతాల్లో పొలాలన్నీ జలమయమయ్యాయి.

ముంపునకు గురైన రహదారి..

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుజరాతిపేటలో ప్రధాన రహదారి చెరువును తలపించింది. స్థానికులు, వాహనచోదకులు అతికష్టంపై రాకపోకలు సాగించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నేత్రదానంపై అవగాహన

శ్రీకాకుళం సిటీ: బలగలోని ఆదిత్య విద్యాలయంలో 32వ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కంటి ఆరోగ్యం–జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత, చేతుల శుభ్రత, గ్లోబల్ వార్మింగ్, స్వచ్ఛభారత్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, ఆదిత్య విద్యానిలయం కరస్పాండెంట్ సీహెచ్.రాము, బి.రమేష్‌బాబు, ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసరావు, జె.వి.రమణమూర్తి, రెడ్‌క్రాస్ సిబ్బంది సీహెచ్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మ సేద్యానికి గ్రహణం



- 5 నెలలుగా మంజూరుకాని యూనిట్లు
- పెండింగ్‌లో 2,700 దరఖాస్తులు
- జీఎస్టీ ప్రభావంతో ధరల పెరుగుదల

గార: నీటి వృథాను అరికట్టి ప్రతీ బొట్టును సద్వినియోగం చేసుకునేలా అమలవుతున్న సూక్ష్మనీటి సేద్యం పథకం యూనిట్లు ఐదు నెలలుగా ఒక్కటీ మంజూరు కాలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభ నెలలు కావడం, ఆ తర్వాత జూలై నుంచి దేశవ్యాప్తంగా జీఎస్టీ విధానం తెరపైకి రావడం మూలంగా సేద్య పరికరాల ధర నిర్ణయంలో జాప్యమవుతోంది. ఈ పరికరాలపై 18 శాతం జీఎస్టీ విధించడంతో రైతులపై అదనపు భారం పడనుందని ఆందోళన వ్యక్తమవుతోంది. పూర్తిగా వ్యవసాయ ఆధారితమైన మన జిల్లాలో వర్షపాతం తక్కువగా ఉన్న మండలాల్లో సూక్ష్మసేద్యంపై రైతులు మక్కువ చూపుతున్నారు. మామిడి, మిర్చి, ఆయిల్‌ఫామ్, మొక్కజొన్న, తదితర పంటలకు బిందు సేద్యాన్ని వాడుతున్నారు. ఇందులో భాగంగా ఎన్నడూలేని విధంగా గతేడాది జిల్లాలో 1,688 యూనిట్లు మంజూరు చేయడం గమనార్హం. పైగా ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీ, ఇతర వర్గాల్లో సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం, అధిక ఆదాయం గల రైతులకు 70 శాతం రాయితీ ఉంది. ఇప్పటికే ఈ ఏడాదికి 2,700 మంది రైతులు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ దరఖాస్తులన్నీ పెండింగ్‌లో ఉన్నాయి.



జీఎస్టీతో అదనపు భారం...

వస్తు, సేవల పన్ను అమలు వల్ల అన్నదాతపై అదనపు భారం పడుతోంది. బిందు సేద్యం పరికరాలపై 18 శాతం పన్ను విధిస్తున్నారు. గతంలో వ్యాట్ అమలులో ఉన్నప్పుడు 5 శాతం మాత్రమే పన్ను ఉండేది. మరోవైపు కొన్ని ప్రాథమిక పరికరాల ధరలు కొంత తగ్గాయి. ప్రభుత్వం ఎలాగూ పన్ను తగ్గింపు చేయలేని పరిస్థితి ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం రాయితీని పెంచితే పేద, మధ్య తరగతి రైతులకు బిందు, సూక్ష్మసేద్యం అందుబాటులోకి వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

బిందు సేద్యంతో సత్ఫలితాలు..

వర్షాభావ పరిస్థితుల్లోనూ సూక్ష్మనీటి సేద్యం అన్నదాతలను ఆదుకుంటోంది. జిల్లాలో ఎక్కువగా కరువు మండలాలు ఉండటంతో రైతులకు ఈ పథకం అక్కరకు వస్తోంది. దాంతో తక్కువగా పెట్టుబడితో లబ్ధి పొందుతున్నారు.

గాలికుంటువ్యాధి నివారణకు టీకాలు

- పశుసంవర్ధకశాఖ జేడీ వెంకటేశ్వర్లు

పోలాకి: జిల్లాలో 9.2 లక్షల పాడిపశువులకు గాలికుంటువ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా టీకాలు వేస్తున్నట్లు పశు సంవర్థక శాఖ జేడీ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. పోలాకి పశువైద్యశాలను మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి వచ్చే నెల 28వ తేదీ వరకు ఏడీల పర్యవేక్షణలో గ్రామాల్లో టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జీవాలు ఎక్కువగా మృత్యువాత పడుతున్నాయని, పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బీమాపై అవగాహన లేకపోవటంతో ప్రమాదాలు, వ్యాధుల సమయంలో ఎక్కువగా నష్టపోతున్నారని తెలిపారు. ఇటీవల విషపుగడ్డి తిని జీవాలు మృతిచెందిన విషయం ప్రస్తావించగా ఆయన పైవిధంగా స్పందించారు. పశువైద్యాధికారి లక్ష్మణరావు, ఆనందరావు ఉన్నారు.


మాట్లాడుతున్న జేడీ వెంకటేశ్వర్లు

నీట మునిగిన వరి పంటకు సస్యరక్షణ

- రేగిడి ఎంఏవో మధుసూదనరావు

రేగిడి: ప్రస్తుతం విపరీతంగా కురుస్తున్న వర్షాలకు వరి పంట నీట మునిగి, నష్టం వచ్చే పరిస్థితి ఉందని రేగిడి మండల వ్యవసాయ శాఖాధికారి ఎం మధుసూదనరావు హెచ్చరించారు. దీనికి సంబంధించి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని రైతులకు సూచనలు చేశారు. పెరుగుదల దశలో వరి పంట ముంపునకు గురైతే పొలంలో వీలైనంత త్వరగా నీటిని బయటకు పంపాలి. ఎకరానికి 25 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్‌ను వేయాలి. అంతే గాకుండా పాముపొడ తెగుళ్ల బారిన పడిన పంటలో మొదళ్ల దుబ్బుల వద్ద నుంచి ఆకులపై మచ్చలు ఏర్పడతాయి. ఈ తెగుళ్ల ఎక్కువైతే పంట మొత్తం చచ్చిపోతుంది. వీటి నివారణకు ప్రోపికోనోజెల్ ఒక మిల్లీలీటర్ గాని, వాలిడామైసిన్ రెండు మిల్లీ లీటర్లు గాని హెక్సాకోనోజెల్ రెండు మిల్లీలీటర్లు గాని సరిపడినంత నీటిలో కలిపి ఎకరా పొలంలో 15 రోజుల వ్యవధిలో రెండుమార్లు పిచికారీ చేయాలి. దీంతోపాటు ప్రస్తుతం అగ్గి తెగుళ్ల సోకిన పంటకు ముదురు ఆకులపై నూలు కండె ఆకారంలో గోధుమ రంగులో మచ్చలు వచ్చి ఆకులు ఎర్రబడతాయి. క్రమేపీ మచ్చలు కలిసిపోయి పంట ఎండిపోతున్నట్లు కనిపిస్తుంది. వీటి నివారణకు ట్రైసైక్లోజెల్ 0.6 గ్రాములుగాని, కాసుగామైసిన్ రెండు మిల్లీ లీటర్లు లీటరు నీటికి చొప్పున కలిపి పంటలో పిచికారీ చేయాలి.

వెబ్‌సైట్‌లో సీనియారిటీ జాబితా

శ్రీకాకుళం: జెడ్పీ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న జూనియర్ సహాయకుల, టైపిస్టుల కంబైండు టెంటేటివ్ సీనియారిటీ జాబితా–2017, రికార్డు/లేబ్/లైబ్రరీ సహాయకుల టెంటేటివ్ సీనియారిటీ జాబితా–2017ను వెబ్‌సైట్ www. srikakzp. appr. gov. in లో పొందుపరచినట్లు జెడ్పీ సీఈఓ బీ నగేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాలపై ఏ విధమైన అభ్యంతరాలున్నా వెంటనే సంబంధిత ఆధారాలతో ఆయా అధికారుల ద్వారా జెడ్పీ కార్యాలయానికి సెప్టెంబర్ 2వ తేదీ లోగా సమర్పించాలని సూచించారు.

కౌన్సెలింగ్‌కు తొలిరోజు ఇద్దరే హాజరు

ఎచ్చెర్ల క్యాంపస్: ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ మేరకు ఐసెట్ – 2017 తుది విడత కౌన్సెలింగ్‌కు ఇద్దరు విద్యార్థులు హాజరయ్యారు. శ్రీకాకుళం పాలిటెక్నిక్ పురుషుల కళాశాల సహాయ కేంద్రంలో ధ్రువీకరణ పత్రాలు పరిశీలన మంగళవారం ప్రారంభమైంది. బుధవారంతో ఈ ప్రక్రియ ముగియనుంది. గురువారం విద్యార్థుల కళాశాలల సీట్ల కేటాయింపు ప్రకటించనున్నారు. గతంలో కౌన్సెలింగ్‌కు హాజరై సీట్లు లభించనివారు సైతం ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్, అధ్యాపకుడు డీ మురళీకృష్ణ పర్యవేక్షిస్తున్నారు.

నిలిచిన పలాస-గుణుపూర్ పాస్ట్ పాసింజర్

- పాతపట్నం రైల్వే ట్రాక్‌పై విరిగిపడిన చెట్టు

పాతపట్నం: స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై సిరిసిం చెట్టు (ఆంధ్రాటేకు) పడటంతో పలాస–గుణుపూర్ పాస్ట్ పాసింజర్ మంగళవారం తెల్లవారుజామున 5.15 నుంచి 6.15 వరకు నిలిచిపోయింది. పలాస నుంచి రోజూ తెల్లవారు జామున 4.24లకు ఈ రైలు పాతపట్నం రైల్వేస్టేషన్‌కు వస్తోంది. మంగళవారం 50 నిమిషాలు ఆలస్యంగా వచ్చింది. అప్పటికే స్టేషన్ చివర సిరిసిం చెట్టు ట్రాక్‌పై పడటాన్ని రైల్వే గేట్‌మన్ గుర్తించి, రైలు ఇంజన్ డ్రైవర్‌లకు ఈ మేరకు పర్లాకిమిడి పీడబ్ల్యూఐ కార్యాలయానికి సమస్య చేరడంతో వెంటనే సిబ్బంది వచ్చి కటింగ్ మిషన్‌తో చెట్టును కట్ చేసి తొలగించారు. అనంతరం గుణుపూర్–పలాస తిరిగి పాతపట్నం రైల్వేస్టేషన్‌కు 8 గంటలకు రావాల్సిన రైలు పది గంటలకు బయలుదేరి వెళ్లింది. ఏదేమైనప్పటికీ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.


చెట్టును తొలగిస్తున్న రైల్వే సిబ్బంది

18లోగా ఎన్‌టీఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలి

శ్రీకాకుళం: నవంబర్ 5న నిర్వహించే ఎన్‌టీఎస్ –2017 (నేషనల్ టాలెంట్ సెర్చ్) పరీక్షకు గాను ఆన్‌లైన్లో సెప్టెంబరు 18వతేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో ఏ ప్రభాకరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న రికగ్నైజ్ స్కూల్స్, సెంట్రల్ గవర్నమెంట్ స్కూల్స్ సహా కేంద్రీయ, నవోదయ విద్యాలయాలు, ఐసీఎస్ఈ, సీబీఎస్ఈ న్యూఢిల్లీ ఎఫిలియేషన్ కలిగి ఉన్న విద్యా సంస్థల విద్యార్థులు ఈ పరీక్ష రాసేందుకు అర్హులని సూచించారు. సెప్టెంబర్ 20వ తేదీలోగా పరీక్ష రుసుము రూ. 200 చలానా రూపంలో ఎస్‌బీఐ ద్వారా చెల్లించాలని పేర్కొన్నారు. తన కార్యాలయానికి 22వ తేదీలోగా సమర్పించేదుకు ప్రధానోపాధ్యాయులకు గడువు ఉందని తెలిపారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం: నవంబర్ 5న నిర్వహించే ఎన్‌ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ ఎగ్జామినేషన్)–2017కు గాను ప్రభుత్వ, జెడ్పీ, మున్సిపల్, ఎయిడెడ్, వసతి సౌకర్యం లేని ఆదర్శ పాఠశాలలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో ఏ ప్రభాకరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష రాసేందుకు జనరల్ కేటగిరీ విద్యార్థులు 7వ తరగతిలో 55 శాతం, ఎస్సీ, ఎస్టీ 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1.50 లక్ష లోపు ఉండాలని సూచించారు. జనరల్, బీసీ విద్యార్థులు రూ. 100 , ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ విద్యార్థులు రూ. 50 పరీక్ష ఫీజుగా ఎస్‌బీఐ కలెక్ట్ ద్వారా చెల్లించాలని సూచించారు. వెబ్‌సైట్ www. bseap. org లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.

జెరూసలేం యాత్రకు దరఖాస్తుల స్వీకరణ

శ్రీకాకుళం సిటీ: జెరూసలేం యాత్రకు వెళ్లేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం అన్నపూర్ణమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఈ యాత్రకు రూ.87,309గా నిర్ణయించామని పేర్కొన్నారు. వార్షిక ఆదాయం రూ.3 లక్షలలోపు ఉంటే రూ.40 వేలు, మూడు లక్షలు దాటితే రూ.20వేలు సబ్సిడీ వర్తిస్తుందని సూచించారు. మిగిలిన టిక్కెట్ల చార్జీలు, అక్కడి ఖర్చులు క్రిస్టియన్స్ యాత్రికులు భరించుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నం 1800–425–1068, 08645–274069, 274068, లేదా మైనార్టీ సంక్షేమ అధికారి 9963478972, 08922–230250 సంప్రదించాలని కోరారు.



వజ్రపుకొత్తూరు: వరద ముంపులో చిక్కుకున్న బెండి గ్రామానికి చెందిన వరి పొలాలు

భారీ వర్షాలు జలవిలయం సృష్టించాయి. సోమవారం రాత్రి కుండపోతగా వర్షం కురవడంతో పలుచోట్ల చెరువులకు గండ్లుపడ్డాయి. వేలాది ఎకరాల వరి పొలాలు నీటమునిగాయి. గెడ్డల ప్రవాహం అధికమవడంతో పలుచోట్ల రహదారుల మీదుగా వరద నీరు ప్రవహించింది. దీంతో పలుచోట్ల రాకపోకలు స్తంభించిపోయాయి. మరికొన్ని చోట్ల అతికష్టంపై ప్రజలు రాకపోకలు సాగించారు.

జల దిగ్బంధం

- నీట మునిగిన వేలాది ఎకరాల వరి పంట
- పెరుగుతున్న నీటి ప్రవాహం

జల దిగ్బంధంలో పూడిలంక

వజ్రపుకొత్తూరు: మండలంలోని పూడిలంక గ్రామం మరోసారి జల దిగ్బంధం లో చిక్కుకుంది. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పూడిలంక చుట్టూ వరద నీరు నిల్వ ఉండ టంతో ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తు లు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఒడిశాలో కురుస్తున్న భారీ వర్షాలకు వరహాల గెడ్డ, బెండి గెడ్డ, బారికివాని గెడ్డలకు వరది నీరు తాకిడి ఎక్కువై ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండడం తో ఈ వరద నీరంతా పూడిలంక, నువ్వలరేవు ఉప్పుటేరుపై పడు తోంది. ఫలితంగా పూడిలంక కాలిబాట వంతెనకు మూడు చోట్ల గండ్లు పడ్డాయి. నువ్వలరేవు వంతెన పనుల వద్ద యాజమాన్యం ఉప్పుటేరుకు అడ్డంగా గ్రావెల్ రహదారిని అడ్డుగోలుగా నిర్మించడంతో వరద ఉధృతి మరింత పెరిగింది. ప్రస్తుతం పూడిలంక వాసులు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. కూరగాయలకు, తిండి గింజలకు సైతం నోచుకోవడం లేదు. నిత్యం ఈ సమస్య ఉన్నా ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. బెండి గేటు వద్ద, పూండిగ్లోే గ్రామం వద్ద రోడ్డుపైకి మోకాలి ఎత్తులో వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో బెండిగేటు నుంచి వజ్రపుకొత్తూరు, నువ్వలరేవు, మండల కేంద్రానికి గ్రామాలకు వెళ్లేందుకు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. బెండిగెడ్డ వరద ఉధృతికి బెండి, నగరంపల్లి, సీతాపురం, పెద్దబడాం, పెద్ద బొడ్డపాడు శివరావుపురం, పూండిగ్లోే, కొండవూరు ప్రాంతం సమీపంలోని దాదాపు 3800 ఎకరాల్లో వరిపొలాలు నీటమునిగాయి. రెవెన్యూ ఉన్నతాధి కారులు పరిశీలించి ఆదుకోవాలని రైతులు కోరారు. కాగా, మండలంలో మంగళవారం ఉదయానికి 74.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహ సీల్దార్ సనపల రమణయ్య తెలిపారు. ముంపు ప్రాంతాలను పరిశీలించి నష్టాన్ని వీఆర్ఓలతో అంచనా వేస్తామని చెప్పారు. మత్స్యకారుల ఎవరూ చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.

శ్రీకూర్మం సాగునీటి కాలువకు గండి

గార: అధిక వర్షాలు, నాగావళి నదికి వరదపోటుతో శ్రీకూర్మం (నాగావళి) సాగునీటి కాలువకు మంగళవారం భారీ గండి ఏర్పడింది. సోమవారం రాత్రి నుంచి భారీ వర్షాలతో పాటు కాలువలో నీటి ప్రవాహం ఎక్కువగా రావడం, గట్లు బలహీనంగా ఉండటంతో లంకపేట సమీపంలో నల్లాన మన్మథరావు పొలం వద్ద గండి ఏర్పడింది. దీంతో గొంటి, చీడిపేట, లంకపేట, దీపావళి, మెండపేట, రాళ్లపేట తదితర గ్రామాలకు చెందిన 1000 ఎకరాల మేర వరి పంట నీట మునిగింది. కనీసం గట్టు కూడా కన్పించని పరిస్థితి ఏర్ప డింది. ఇప్పటికే 24 గంటల పాటు నీటమునిగిన వరిచేను మరో రోజంతా ఇదే పరిస్థితి ఉంటే పంట కుళ్లిపోయే అవకాశాలు ఎక్కువ. నారాయణపురం చానల్ అధికారులు స్పందించి సాగునీటి పంపిణీ నిలిపివేస్తే కొంతమేర పొలాల్లో నీరు నిలిచిపోయే అవకాశాలు తక్కువ ఉంటాయి. మండలంలో ఇప్పటికే 9 వేల ఎకరాల్లో వరి పంట నీట మునిగినట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అధికారులు స్పందించి గండి పూడ్చాలని సర్పంచ్ శిమ్మ ధర్మరాజు, మాజీ సర్పంచ్ చల్ల శ్రీనివాసరావు, వైస్ సర్పంచ్ కిరణ్, రైతులు కోరుతున్నారు.



శ్రీకూర్మం కాలువకు ఏర్పడిన గండి

వరద తాకిడికి పూడిలంక కాలిబాటకు ఏర్పడిన గండి

విద్యార్థులకు వాన నీటి కష్టాలు

గార: మండలంలోని పెద్ద మత్స్యకార గ్రామమైన బందరు వానిపేటలో ప్రాథమిక పాఠశాల జలమయమైంది. సోమ వారం రాత్రి, మంగళవారం ఉదయం కురిసిన వర్షాలకు ప్రాంగణమంతా నీరు నిలిచిపోయింది. ఉపాధ్యాయులు వచ్చి కొంతనీరు తొలగించారు. అప్పటికే పాఠశాల గదిలో నీరు చేరిపోయింది. అంపోలు పంచాయతీ ఆడవరం పాఠశాల గదుల్లోకి సైతం వర్షపు నీరు చేరిపోయింది. దీంతో విద్యార్థు లు అవస్థలు పడ్డారు. రామకృష్ణాపురం, కళింగపట్నం తదితర పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.



గార మండలం ఆడవరంలో పాఠశాల గదిలో నిలిచిన వర్షపు నీరు

సునాముది కాలువకు గండి



చీపిగెడ్డపై పొంగి ప్రవహిస్తున్న నీరు

మందస: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మందస మండలంలోని సునాముది కాలువకు ఉమా గిరి వద్ద గండి పడింది. చీపిగెడ్డకు నీరు చేరడంతో కల వ్వర్టు పొంగి ప్రవహిస్తోంది. గెడ్డపై ప్రవాహం ఎక్కువగా ఉండడంతో గిరిజనుల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. బెల్లుపటియా వద్ద కూడా మహేంద్రత నయ ఉధృతంగా ప్రవహిస్తోంది. బెల్లుపటియా కల వ్వర్టుపై నుంచి నీరు ప్రవహిస్తోంది. దీంతో వందలాది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. డబార్సింగి, కళింగదళ్, దామోదరసాగరం రిజర్వాయ ర్లలో భారీగా నీరు చేరింది.

స్తంభించిన రాకపోకలు

టెక్కలి రూరల్: మండలంలోని పెద్దరోకల్లపల్లి నుంచి సీతారామపల్లి గ్రామానికి వెళ్లే రహదారి వర్షపునీటితో నిండిపో యింది. దీంతో ఇరువైపులా రాకపోక లు స్తంభించిపోయాయి. రహదారికి మధ్యలో వంతెన మీదుగా నీరు పారు తుండటంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



టెక్కలి రూరల్: వంతెన పైనుంచి ప్రవహిస్తున్న వర్షపు నీరు

ముంపునకు గురైన నీలకంఠేశ్వర దేవాలయం



ముంపునకు గురైన పురాతన ఆలయం

వజ్రపుకొత్తూరు: అనంతగిరిలోని పురాతన నీలకంఠేశ్వర స్వామి దేవాలయం వరద ముంపునకు గురైంది. దాదాపు 70 ఏళ్ల క్రితం నాటి ఈ ఆలయంలోకి భారీగా నీరు చేరడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. అధికారులు స్పందించి పురాతన ఆలయాన్ని రక్షించేఆ చర్యలు తీసు కోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎడమ కాలువ గండి పూడ్చివేత

బూర్జ: మండ లంలోని కొత్తవలస సమీపంలో తోటపల్లి ఎడమకాలువకు పాలవలస బ్రాంచ్ చానల్ వద్ద పడిన గండిని నీటి పారుదలశాఖ అధికారులు రైతుల సాయంతో మంగళవారం పూడ్చి వేశారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తోటపల్లి ఎడమ కాలువ గండి పడటంతో ఇసుక బస్తాలతో ఇసుక బస్తాలతో తాత్కాలికంగా పూడ్చేందుకు రైతులు శ్రమించారు. ఇప్పటికే రెండు రోజులుగా పొలాల్లో నీరు నిలిచిపోవ టంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

పోటెత్తిన వరద నీరు

- ఒడిశాలో వర్షాలకు ఆంధ్రాలో వరదలు
- జలదిగ్బంధంలో 10కి పైగా గ్రామాలు



బెండిగేటు రైల్వే ట్రాక్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న బెండి గెడ్డ

కాశీబుగ్గ: ఆంధ్రా–ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లి పంట పొలాలపై ప్రవహిస్తున్నాయి. పరిసర ప్రాంతాల్లో ఉన్నటు రోడ్లు జలమయం కావడంతో రాకపోక లకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సోమ వారం రాత్రి కురిసిన వర్షాలకు ఆంధ్రా–ఒడిశా సరిహద్దు పర్వత శ్రేణి మహేంద్రగిరుల్లో ప్రారంభ మైన వరద నీరు పోటెత్తింది. మంగళవారం ఉద యానికి ఒడిశా నుంచి పలాస మండలంలోకి ప్రవే శించడంతో రోడ్లు జలమయమయ్యాయి. కంబిరిగాం బ్రిడ్జి నుంచి ప్రమాదకర స్థాయిలో నీటి ప్రవాహం ఉండడంతో పలాస వైపు రాకపోకలు స్తంభించిపోయాయి. ఇక్కడ పోలీసులు వంతెన వద్ద గస్తీ కాశారు. నవర రామకృష్ణాపురం, పెదంచ ల, గోదావరిపురం, వీరరామచంద్రపురం, చినంచ ల, గంగువాడ, ఈదురాపల్లి, కేదారిపురం, కంబరి గాం ప్రజలకు బయట ప్రపంచంతో సంబంధాలు నిలిచిపోయాయి. కంబిరిగాం, బ్రాహ్మణతర్లా, లక్ష్మీ పురం, టోల్‌గేటు, రైల్వే వంతెన వద్ద ప్రమాదకర స్థాయిని మించి వరద నీరు ప్రవహించింది.



శ్రీకాకుళం నగరంలో జిల్లా సహకార అధికారి కార్యాలయం వద్ద నిల్వ ఉన్న వర్షపునీరు



బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఒడిశా రాష్ట్రంతో పాటు జిల్లాలో రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. వంశధార, నాగావళి, ఇతర నదులు ఉధృతంగా ప్రవహిస్తుండగా, గెడ్డలు, చెరువులు ఉప్పొంగాయి. వర్షంతో పాటు వరద నీరు పోటెత్తడంతో జిల్లాలో పలు సాగునీటి కాలువలకు గండ్లు పడ్డాయి. ఖరీఫ్ వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. వేల ఎకరాల్లో వరి పైరు నీటమునిగింది. రెండు రోజులుగా పొలాల నుంచి నీరు కదలకపోవడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. వరి పైరుకు నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడిందని వాపోయారు. వరితో పాటు చెరుకు, పత్తి, కూరగాయల పంటలకు ప్రమాదం పొంచివుంది. నిరంతరంగా వర్షాలు కురుస్తుండడంతో పలు చోట్ల పూరిళ్లు, గోడలు, చెట్లు కూలిపోయాయి. కొన్ని చోట్ల ప్రభుత్వ పాఠశాలల ఆవరణల్లో మోకాళ్ల లోతులో వర్షపునీరు తిష్ఠవేసింది. పాఠశాలలకు వెళ్లేందుకు, తిరిగి బయటకు వచ్చేందుకు విద్యార్థులు నానా పాట్లు పడ్డారు. మరికొన్ని చోట్ల రహదారులు, వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహించింది. దీంతో ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వర్షాలు వల్ల జిల్లాలో సంభవించిన నష్టాలపై 'సాక్షి' ఫోకస్.

– 'సాక్షి' నెట్‌వర్క్

● జిల్లా
● ఉధృ
● ఉపొ



వజ్రపుకొత్తూరు: కుళ్లిన వరి నాట్లు చూపిస్తున్న రైతులు



నరసన్నపేట: బోర్డు ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపునీరు



పాలకొండ రూరల్: గారమ్మకాలనీలోకి వచ్చిన వర్షపునీరు



సోంపేట: ముంపునకు గురైన బీల ప్రాంతం



నరసన్నపేట: తహసీల్దార్ కార్యాలయం వద్ద విరిగిన చెట్టు



వంగర: ఓనె అగ్రహారంలో చెరుకు పంటలో చేరిన వరద నీరు



గార: లింగాలవలస సమీపంలో ముంపునకు గురైన వరి పైరు



సంతకవిటి: రామారాయపురం వద్ద నీట మునిగిన వరి పొల



పాలకొండ రూరల్: బుక్కూరు వద్ద చెరువును తలపిస్తున్న వరి

నరసన్నపేట: జాతీయ రహదారికి ఆనుకొని రెడ్డికిపేట మార్గంలో వరదనీటిలో ఉన్న ఇళ్లు





కాశీబుగ్గ: పలాస పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో చేరిన వర్షపునీటిని బయటకు తోడుతున్న న్యాయవాది



టెక్కలి రూరల్: ఆదిఆంధ్రా వీధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మోకాళ్లు లోతు నీటి నుంచి బయటకు వస్తున్న విద్యార్థులు

…ేడనం


- …ల్లో భారీగా కురుస్తున్న వర్షాలు
- …ృతంగా ప్రవహిస్తున్న వంశధార, నాగావళి నదులు
- …ప్పొంగిన గెడ్డలు, చెరువులు
- పలు సాగునీటి కాలువలకు గండ్లు
- వేల ఎకరాల్లో ముంపునకు గురైన వరి పైరు
- ఆందోళనలో అన్నదాత




శ్రీకాకుళం నగరంలో ప్రధాన రోడ్డుపై భారీగా నిల్వ ఉన్న వర్షపునీరు



జలుమూరు: సుసరాం వద్ద ఉప్పగెడ్డ కాలువకు పడిన గండి



…ు





భామిని: కోతకు గురైన ఏబీ రోడ్డు




మందస: నారాయణపురంలో కూలిన పూరిల్లు



నరసన్నపేట: గొట్టిపల్లి మార్గంలో నీటమునిగిన వరి పైరు

…లాలు










…పొలాలు

భామిని: సాలికిరిలో నీటమునిగిన వరి పైరు

సోంపేట: దామోదరపురంలో కూలిపోయిన వరలక్ష్మి పూరింటి గోడ

ఎల్.ఎన్.పేట: కోవిలాం వద్ద ఏబీ రోడ్డుకు ఎగువన నీట మునిగిన వరి పొలాలు

1 నుంచి ఒక్కపూటే తరగతులు



ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో సెప్టెంబరు 1వతేదీ నుంచి ఒక్కపూటే తరగతులు నిర్వహించనున్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు విద్యార్థులు విజ్ఞప్తి చేయడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏయూ పీజీ సెంటర్‌గా ఉన్నప్పుడు ప్రయోగాలు లేని కోర్సులకు సంబంధించి ఒక్క పూట తరగతులు ఇక్కడ నిర్వహించేవారు. దీన్ని 2008 జూన్ 25న బీఆర్ఏయూగా ఏర్పాటు చేశాక మొదటి వీసీ, ప్రొఫెసర్ ఎస్వీ సుధాకర్ తరగతులు నిర్వహణలో మార్పులు చేశారు. అప్పటి వరకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉన్న తరగతులను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 4 వరకు మార్పు చేశారు. అప్పట్లో విద్యార్థులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. నెలరోజుల పాటు తరగతులు బహిష్కరించారు. అయినప్పటికీ ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. ఇదే విధానం ఇప్పటి వరకు కొనసాగుతోంది. ప్రస్తుతం ఏయూ వీసీ గొల్లపల్లి నాగేశ్వరరావు ఇన్‌చార్జి వీసీగా బాధ్యతలు చేపట్టాక అన్ని విభాగాలు విద్యార్థులు వినతులు అందజేశారు. దీంతో ఇతర విశ్వవిద్యాయాల్లోనూ ఏయూలోనూ అమలు చేస్తున్న విధానాలను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ఈ మేరకు ఉదయం 8 నుంచి 1.30 గంటల వరకు తరగతులు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ప్రారంభంలో బోధకులకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 వరకు సమయపాలన నిర్ణయించారు. వీరి విజ్ఞప్తి మేరకు సమయపాలన మారనుంది.

ఈ కోర్సులకు వేళల్లో మార్పులు...

ప్రస్తుత నిర్ణయం మేరకు ప్రయోగాలు లేని కోర్సులు గణితం, ఎంకాం, ఎకనామిక్స్, ఎంఎల్ఐఎస్సీ, ఎంఈడీ, సోషల్ వర్కు, రూరల్ డెవలప్‌మెంట్, ఆంగ్లం, తెలుగు, ఎంజేఎంసీ, ఎంబీఏ, ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, బీఈడీ (మెంటల్లీ రిటార్డు) తరగతులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించనున్నారు. అదేవిధంగా ప్రయోగాలున్న కోర్సులు బయోటెక్నాలజీ, జియో ఫిజిక్స్, ఫిజిక్స్, ఆర్గానిక్ కెమిస్ట్రీ, జియోలజీ, ఎంసీఏ తరగతులు 9 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ కోర్సుల నిర్వహణ ఉదయం సరిపోతుందని, తరగతుల బోధనలో భాగంగానే ప్రయోగాలు నిర్వహిస్తున్నారని సైన్స్ విద్యార్థులు అంటున్నారు. అయితే రెండు పూటలా తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరిగి ఉపాధి అవకాశాలు త్వరితగతిన పొందే అవకాశముంటుందని అధికారులు భావిస్తున్నారు.


తరగతి గదిలో విద్యార్థులు

సమయపాలన గాడిలో పడేనా..

అధికారులు నిర్ణయం ప్రకారం బోధకులు ఉదయం 8 గంటలకు తరగతి గదుల్లో ఉండాలి. ప్రస్తుతం 9 గంటలకు రాని అనేక మందికి అధికారులు నోటీసులు సైతం ఇచ్చారు. ఎక్కువ మంది విశాఖపట్నం నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సమయపాలన పాటిస్తారో? లేదో? వేచి చూడాల్సిందే.

చదువుకునేందుకు మంచి అవకాశం...

ఒక్కపూట తరగతులు నిర్వహించనున్న నేపథ్యంలో పీజీ కోర్సు విద్యార్థులు చదువుకునేందుకు మంచి అవకాశం లభిస్తుంది. గతంలో ఇదే మాదిరిగా తరగతులు నిర్వహించగా ఎంఈడీ, గణితం, ఆంగ్లం, వంటి విద్యార్థులు పార్టుటైంగా ప్రైవేట్ పాఠశాలల్లో బోధకులుగా పని చేశారు. వీరికి ఆర్థిక ప్రయోజనం ఉండేది. ప్రస్తుతం పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు, పార్టు టైం ఉద్యోగాలు చేసుకునేందుకు వీలు కలుగుతుంది. మరోవైపు గ్రంథాలయం, రీడింగ్ రూంలకు సైతం డిమాండు పెరగవచ్చు. ఈ మేరకు లైబ్రరీలో వసతిపై అధికారులు ఏ విధంగా దృష్టి పెట్టాల్సి ఉంది. ఏదేమైనప్పటికీ పీజీ విద్యార్థులు పోటీపరీక్షలకు శ్రమించి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందనడంలో అతిశయోశక్తిలేదు.

విద్యార్థులు విజ్ఞప్తి మేరకు నిర్ణయం



వర్సిటీలో ఆర్ట్సు, గణితం కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఒక్కపూట తరగతుల కో సం వినతులు అందజేశారు. చ దువుకునేందుకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు వీలుగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మార్పు చేశాం. సెప్టెంబరు 1 నుంచి కొత్త వి ధానం అమలు చేస్తాం. బోధన సిబ్బంది సమయపాలన తప్పనిసరి.

– ప్రొఫెసర్ గొల్లపల్లి నాగేశ్వరరావు, ఇన్‌చార్జి వీసీ, అంబేద్క ర్ విశ్వవిద్యాలయం

జిల్లాలో 582 చెత్త నుంచి సంపద కేంద్రాలు

జెడ్పీ సీఈవో నగేష్


కేంద్రాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో నగేష్

రాజాం రూరల్: జిల్లాలో 582 పంచాయతీల్లో చెత్త నుంచి సంపద కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని జెడ్పీ సీఈవో జీ నగేష్ తెలిపారు. మండల పరిధి పొగిరి గ్రామంలో చెత్త నుంచి సంపద కేంద్రాన్ని లావేరు మండల అధికారులతో కలసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జడ్డు విష్ణుమూర్తి వద్ద వివరాలు సేకరించారు. అనంతరం మాట్లాడుతూ ఇంత వరకు జిల్లాలో 486 కేంద్రాలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అందులో 125 వివిధ దశల్లో ఉన్నాయని, 27 మాత్రమే పూర్తయ్యాయని, 10 కేంద్రాలు వాడుకలో ఉన్నాయని పేర్కొన్నారు. పొగిరి కేంద్రం జిల్లాలోనే గుర్తింపు పొందిందని ప్రశంసించారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో కొత్తగా ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నవారికి పొగిరిలో శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేశామన్నారు. స్వచ్ఛ గ్రామాలను నిర్మించాలంటే ప్రతి పంచాయతీలోనూ ఈ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట లావేరు ఎంపీడీవో ఎం కిరణ్‌కుమార్, ఏడీ ఆర్ అప్పారావు, ఎంపీడీవో వెంకటేష్, ముప్పిడి సురేష్ ఉన్నారు.

లైవ్ స్టాక్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

రాజాం : స్థానిక నగర పంచాయతీ పరిధిలోని ఫైర్‌స్టేషన్ ఎదురుగా ప్రభుత్వ స్థలాన్ని మంగళవారం జేసీ చక్రధరబాబు పరిశీలించారు. రాజాం మండల లైవ్ స్టాక్ పాయింట్ భవన నిర్మాణం నిమిత్తం దీన్ని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. మొత్తం 56 సెంట్లు స్థల వివరాలు సేకరించారు. ఇక్కడ గోదాం ఏర్పాటు, వచ్చి పోయే వాహనాల వల్ల కలిగే ఇబ్బందులపై ఆరాతీశారు. తహసీల్దార్ వై శ్రీనివాసరావు వద్ద మరిన్ని వివరాలు సేకరించారు.


రాజాంలో స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ చక్రధర్‌బాబు

సత్ఫలితాలు దిశగా రైతు సేవలో రెవెన్యూ

జిల్లాలో నిర్వహించిన ×రైతు సేవలో రెవెన్యూ శాఖ సత్ఫలితాలిచ్చిందని జేసీ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం ద్వారా సకాలంలో 60 శాతం మేర సమస్యలు పరిష్కరించామన్నారు. చిన్నపాటి సమస్యలు క్షేత్రస్థాయిలో పూర్తి చేశామని తెలిపారు.

ఖైనీ, పాన్‌మసాలా ప్యాకెట్ల స్వాధీనం

- ముగ్గురు వ్యక్తులపై కేసు
- బరంపురం నుంచి విజయవాడకు తరలిస్తున్న వైనం


సీజ్ చేసిన పాన్‌మసాలాలు, ఖైనీ ప్యాకెట్లతో నిందితులు

ఇచ్ఛాపురం: పట్టణంలోని పాతబస్టాండులో మంగళవారం రూ. 37,300 విలువ గల ఖైనీ, పాన్ మసాలా ప్యాకెట్లను పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం మేరకు... విజయవాడకు చెందిన వీ శ్రీనివాస్, సత్యవాడ రాంబాబు, దేవరాపల్లి వెంకటరమణ ఒడిశాలోని బరంపురంలో ఖైనీ, పాన్‌మసాలాలను కొనుగోలు చేసి 8 లగేజి బ్యాగులతో ప్రైవేటుబస్సులో ఇచ్ఛాపురానికి తరలించారు. ఇక్కడ వీరి కదలికలపై పోలీసులకు అనుమానం వచ్చి తనిఖీ చేయగా వ్యవహారం బయటపడింది. ఈ మేరకు వారిపై ఎస్ఐ బీ మంగరాజు కేసు నమోదు చేశారు.

ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ ఏర్పాటు

కలెక్టరు ధనుంజయరెడ్డి

శ్రీకాకుళం పాతబస్టాండ్:

జిల్లాలో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టరు కే ధనుంజయరెడ్డి తెలిపారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా క్రైసిస్ గ్రూప్ (జిల్లా పరిశ్రమలలో ఏర్పడే ప్రమాదకర పరిస్థితుల పర్యవేక్షణ బృందం) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఏటా కనీసం రెండుసార్లు పరిశ్రమల లోపల, పరిసర ప్రాంతాలను కలుపుకుంటూ మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించారు. సివిల్ డిఫెన్సు వ్యవస్థను భాగస్వామ్యం చేయాలని తద్వారా వలంటీర్లు సహాయ సహకారాలు బాగా ఉపయోగ పడతాయన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో అవసరమయ్యే మందులు, నిల్వలు ఉంచాలని సూచించారు. పరిశ్రమల్లో ఫైర్ రిజర్వాయర్ పూర్తిగా అందుబాటులో ఉండాలని, అగ్నిమాపక శాఖ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ, పర్యావరణ, కాలుష్య మండలి, స్థానిక సంస్థలు, వ్యవసాయ శాఖ, ట్రేడ్ యూనియన్లను ఇందులో పూర్తిగా భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ఇందుకుగాను గుజరాత్, భారత ప్రభుత్వాలు రూపొందించిన విపత్తుల నిర్వహణ ప్రణాళికలపై అధ్యయనం చేయాలని సూచించారు. కర్మాగారాల శాఖ డీసీఐ నారాయణరావు మాట్లాడుతూ జిల్లాలో అమ్మోనియా, బ్రోమైడ్, క్లోరిన్ అమ్మోనియా, ఎన్‌హైడ్రాస్ వంటి ప్రమాదకరమైన రసాయనాలు వినియోగించే పరిశ్రమలు ఉన్నాయన్నారు. అందువల్ల ఇక్కడ పరిస్థితులు పర్యవేక్షించేందుకు జిల్లా బృందం పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో జేసీ–2 పీ రజనీకాంతారావు, డీఎస్పీ కే భార్గవ నాయుడు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జే రామ్‌కుమార్, డీఎంహెచ్‌వో ఎస్ తిరుపతిరావు, విపత్తుల శాఖ అధికారి ఎల్ కృపానందం, కాలుష్య మండలి ఈఈ సుదర్శనం, వ్యవసాయశాఖ జేడీ జీ రామారావు, నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ నూకేశ్వరరావు, రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి బలివాడ మల్లేశ్వరరావు, వివిధ కర్మాగారాల ప్రతినిధులు పాల్గొన్నారు.


క్రైసిస్ గ్రూప్ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టరు ధనుంజయరెడ్డి

అంతర్జాతీయ నృత్యోత్సవంలో జిల్లాకు పురస్కారాలు


సాంస్కృతిక ప్రదర్శనలో శ్రీకాంత్ బృందం

శ్రీకాకుళం సిటీ: అంతర్జాతీయ నృత్యోత్సవంలో జిల్లాకు చెందిన నృత్య దర్శకుడు రఘుపాత్రుని శ్రీకాంత్ బృందానికి పురస్కారాలు లభించాయి. కల్పశ్రీ పెర్‌ఫార్మింగ్ ఆర్ట్సెసెంటర్ నేతృత్వంలో కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సంయుక్త ఆధ్వర్యంలో (హైదరాబాదు) త్యాగరాజ గానసభలో మూడ్రోజులపాటు ఇటీవల నృత్యోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కూచిపూడి రంగంలో విశేష కృషి చేస్తున్న రఘుపాత్రుని శ్రీకాంత్‌కు ×కల్పశ్రీ నాట్య నటరాజ₹ పురస్కారాన్ని డైరెక్టరు సుజేంద్రబాబు, లక్ష్మిమణి అందజేశారు. ఆయన శిష్యులు కౌండిన్య, బాలచందర్‌లకు కల్పశ్రీ యువ నాట్యపురస్కారాలు ప్రదానం చేశారు.

వడివడిగా..

- లక్ష్యానికి చేరువగా రవాణాశాఖ
- టార్గెట్ రూ.102.86 కోట్లు
- నాలుగు నెలల్లో రూ. 39.42 కోట్లు వసూలు



రవాణాశాఖ కార్యాలయం

పాతశ్రీకాకుళం: రవాణాశాఖ లక్ష్యానికి చేరువలో ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం ఆదాయం బాగా పెరిగింది. ఈ ఏడాది ముగింపునకు ఇంకా ఏడు నెలలు గడువు ఉంది. జిల్లా రవాణాశాఖకు రూ.102.86 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకూ (జూలై)వరకూ రూ.39.42కోట్ల ఆదాయం చేకూరింది.

ఆదాయం ఇలా..

ఈ ఏడాది వివిధ కేటగిరీల కింద కేటాయించిన లక్ష్యాలను సాధించే విషయంలో రవాణాశాఖ టార్గెట్ చేరేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది. 2017 ఏప్రిల్ నుంచి జూలై వరకూ అంటే సుమారు నాలుగు నెలల్లో క్వార్టర్లీ ట్యాక్స్ నుంచి లైఫ్‌ట్యాక్స్, సర్వీస్ చార్జీలు, ఇలా అన్ని ట్యాక్స్‌ల లక్ష్యాన్ని చేరుకోనుంది. వాహనాల క్వార్టర్లీ ట్యాక్స్ లక్ష్యం రూ. 19.09కోట్లు కాగా ఇప్పటివరకూ రూ.9.51కోట్లు సాధించారు. లైఫ్ ట్యాక్స్‌కు రూ. 39.01కోట్లు లక్ష్యం కాగా రూ.14.34కోట్లు; ఫీజులు రూ.13.14కోట్లు కాగా రూ.7.02కోట్లు; సర్వీస్ చార్జీల లక్ష్యం రూ.4.12కోట్లు కాగా రూ.1.42కోట్లు; వాహనాల తనిఖీలలక్ష్యం రూ. 27.5కోట్లు కాగా రూ.7.13కోట్లు వసూలు చేశారు.

అన్ని లావాదేవీలు కార్యాలయాల్లోనే

జిల్లాలో ప్రధానంగా పాలకొండ, ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి శాఖల్లో కార్యాలయాలు ఉన్నాయి. నిత్యం వీటికి సంబంధించి అన్ని లావాదేవీలు ఈ కార్యాలయాల్లోనే నిర్వహిస్తున్నారు. వాహనాల రిజిస్ట్రేషన్లు, క్వార్టర్లీ ట్యాక్స్, సర్వీస్ చార్జీలు, వాహనాల తనిఖీలకు సంబంధించి జరిమానాలు రవాణా శాఖ వసూలు చేస్తోంది. డ్రైవింగ్ లైసెన్సు నుంచి లైఫ్‌ట్యాక్స్ వరకూ ఈ శాఖ పరిధిలోనే ఉంటాయి. ఇటీవల వాహనాలు కొనుగోళ్లు పెరగడంతో రవాణా శాఖకు ఆదాయం బాగా పెరిగింది.

ఏజెంట్లను ఆశ్రయించొద్దు



ఆయా వాహనాలకు రిజిస్ట్రేషన్లు చేస్తామని చెప్పిన ఏజెంట్లను ఎవ్వరూ ఆశ్రయించొద్దు. వాహనాలకు నింపాల్సిన దరఖాస్తు ఫారాలతో పాటు అన్ని సేవలు రవాణాశాఖలో అందుబాటులో ఉన్నాయి. మీ వాహనాలకు కట్టాల్సిన ప్రతి పైసా నేరుగా చలానా ద్వారా కడితే సరిపోతుంది. ఎవరికీ ఎటువంటి కమిషన్లు చెల్లించాల్సిన అవసరం లేదు.

– టీటీసీ సి.హెచ్.శ్రీదేవి

2,99,031వాహనాలకు రిజిస్ట్రేషన్‌లు

ఈ ఏడాది ట్యాక్స్ వసూలులోనేగాక వాహనాల రిజిస్ట్రేషన్లలోనూ రవాణా శాఖ జోరుమీద ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం పూర్తికాక ముందే గత ఏడాది వాహనాల రిజిస్ట్రేషన్ సంఖ్యను మించింది. ఈ ఏడాది 2,99,031 వాహనాలకు రిజిస్ట్రేషన్లు చేశారు. గత ఏడాది 2,55,376 వాహనాలకు రిజిస్ట్రేషన్లు అయ్యాయి. వీటిలో మోటార్ సైకిళ్లు ఎక్కువగా ఉన్నాయి. తర్వాతి స్థానంలో ఆటోలు ఉన్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 18,806 వాహనాలు రిజిస్ట్రేషన్ కాగా గత ఏడాది 17,352 వాహనాలు రిజిస్ట్రేషన్ అయ్యాయి.

ఉప ఎన్నికల్లో నీ ఓటమి మరచిపోయావా?

- మంత్రి అచ్చెన్నకు రాజాం ఎమ్మెల్యే జోగులు ప్రశ్న



సమావేశంలో మాట్లాడుతున్న కంబాల జోగులు, తదితరులు

రాజాం: గతంలో టెక్కలి నియోజకవర్గ ఉపఎన్నికల్లో ఓడిపోయిన విషయాన్ని మరచి వ్యవహరించడం తగదని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడికి రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు హితవు పలికారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలిచినంత మాత్రాన ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. 2009 ఉప ఎన్నికల్లో కొర్ల భారతిపై ఓడిపోయిన విషయాన్ని గుర్తించుకోవాలని పేర్కొన్నారు. నంద్యాలలో అభివృద్ధి ప్రలోభాలు పెట్టి గెలిచారని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలకు వస్తే టీడీపీకి పరాజయం తప్పదన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి కూడా దిగజారుడు రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజల్లోకి వచ్చి గెలవాలని సూచించారు. అభివృద్ధి సాధించిన ఘనత ఉంటే టెక్కలిలో రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, యూత్ కన్వీనర్ వంజరాపు విజయ్‌కుమార్, అంతకాపల్లి సర్పంచ్ ప్రతినిధి వాకముల్ల చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సుకు బీఆర్‌ఏయూ రిజిస్ట్రార్



తులసీరావును సన్మానిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గుంట తులసీరావు తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగిన జాతీయ సదస్సులో పాల్గొన్నారు. 'మానిటరింగ్ ఇన్ ద ఎమర్జింగ్ గ్లోబల్ ఎకానమీ' అన్న అంశంపై ఈ సదస్సును నిర్వహించారు. అంతర్జాతీయ వ్యాపారం, ప్రపంచీకరణ ప్రభావం అంశంపై ఆయన ప్రసంగించారు. స్థానిక వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ భాస్కరరావు, రిజిస్ట్రార్ దేవరాయలునాయుడు, అధికారులు తులసీరావును సన్మానించారు

కోడిరామ్మూర్తి స్టేడియం పునర్నిర్మాణం కలేనా?

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి

శ్రీకాకుళం అర్బన్: కలియుగ భీముడిగా పేరొందిన కోడిరామ్మూర్తి పేరు మీద 1983 నెలకొల్పిన క్రీడా ప్రాంగణ పునర్నిర్మాణం కలేనా? అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి శాంతి ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ స్థాయి క్రీడాకారులను దేశానికి అందించిన ఘనత కోడి రామ్మూర్తి స్టేడియానికే దక్కిందన్నారు. ఈ మైదానాన్ని పునర్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తామంటూ సీఎం హామీలు గుప్పించారన్నారు. అప్పటి క్రీడా మంత్రి అచ్చెన్నాయుడు ఈ మైదానం జాతీయస్థాయి క్రీడలను నిర్వహించడానికి వీలుగా నిర్మిస్తామని గొప్పలు చెప్పారన్నారు. స్టేడియం దుస్థితిపై అన్నివర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో రెండేళ్ల క్రితం సర్కారు దిగొచ్చి రూ.15 కోట్లు మంజూరు చేసిందన్నారు. సీఎం శంకుస్థాపన చేసి 15 నెలలు పూర్తవుతున్నా పనులకు అతీ గతి లేకపోవడం విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. స్టేడియం ఆధునికీకరణ 20 నెలల్లో పూర్తి చేస్తామని జీఓలు విడుదల చేసినా ఫలితం శూన్యమన్నారు. రాష్ట్రమంత్రి ఇసుక, మద్యం దందాలకే పరిమితమై జిల్లా అభివృద్ధిని తుంగలో తొక్కారని విమర్శించారు.

జాతీయ కాన్ఫరెన్స్‌లో ఐటీడీఏ పీవో

సీతంపేట: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మంగళవారం జరిగిన సీబీపీఎస్ (సెంటర్ ఫర్ ఇన్నోవేషన్స్ పబ్లిక్ సిస్టమ్) సదస్సులో రివిజిటింగ్ ట్రైబల్ పాలసీస్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్స్ అనే అంశంపై సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి లోతేటి శివశంకర్ మాట్లాడారు. సీతంపేట ఐటీడీఏ పరిధిలో అమలు చేస్తున్న పథకాలను వివరించారు. గిరిజన విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన నెలనెలా వెన్నెల పథకం, క్రీడలు, వివిధ దినోత్సవాలను పాఠశాలల్లో ఏవిధంగా అమలు చేయాలనే అంశంపై వివరించారు. ఈ సదస్సుకు 17 రాష్ట్రాల నుంచి అధికారులు హాజరయ్యారు. ఏపీ నుంచి పాడేరు, పార్వతీపురం, రంపచోడవరం ఐటీడీఏల పీవోలు అధికారులు పాల్గొన్నారు.

కాన్‌కాస్టు పరిశ్రమ తెరవాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల డిమాండ్

శ్రీకాకుళం అర్బన్: అక్రమ లే-ఆఫ్‌తో మూసివేసిన కాన్‌కాస్ట్ పరిశ్రమ వెంటనే తెరవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాస్, డి. గోవిందరావు డిమాండ్ చేశారు. శ్రీకాకుళంలోని ఎన్‌జీఓ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కార్మిక,ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కార్మిక చట్టాలు తుంగలో తొక్కి రాష్ట్ర ప్రభుత్వ అండతో కాన్‌కాస్ట్ యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కాన్‌కాస్ట్ యాజమాన్యం అక్రమ లే-ఆఫ్ వల్ల 650 కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మూసేసిన పరిశ్రమలను ప్రభుత్వం తెరిపించకుండా.. విదేశాల నుంచి పెట్టుబడులు వస్తాయి, ఉపాధి దొరుకుతుందని సీఎం అబద్దపు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కాన్‌కాస్ట్ కార్మికులు అక్రమ లే-ఆఫ్‌కు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 31న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్, సెప్టెంబర్ 5 నుంచి కలెక్టరేట్ వద్ద రిలే దీక్ష చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.తేజేశ్వరరావు, కేవీపీఎస్ నాయకులు గణేష్, బగాది శ్రీను తదితరులు ప్రసంగించారు. పోరాటానికి సంఘ భవన నిధి రూ. 40వేలు కార్మిక సంఘాలు ప్రకటించాయి. అరబిందో వర్కర్స్ యూనియన్, శ్యామ్‌పిస్టన్స్, నాగార్జున అగ్రికెమ్, బొట్లింగ్, టోల్‌ప్లాజా ,రిమ్స్, భవన నిర్మాణ కార్మిక సంఘం, ట్రాన్స్‌వర్డ్ గార్నెట్, వరం పవర్ ప్లాంట్ యూని యన్ల నాయకులు ఎన్వీ రమణ, ఎస్. సీ తారా మరాజు,వి.మధు, సీహెచ్ సూరప్పన్న,ఎం. శ్యామ్ సుందర్, మంతెన హరినాథ్ పాల్గొన్నారు.

నూతన పింఛను విధానం రద్దుచేయాలి

- కలెక్టరేట్ వద్ద ఎస్టీయూ ప్రతినిధుల ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఎస్టీయూ ప్రతినిధులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: నూతన పింఛను విధానం రద్దు చేసి, సామాజిక, ఆర్థిక భద్రతకు భరోసా ఇచ్చే పాతపింఛను విధానాన్ని తిరిగి అమలులోకి తీసుకురావాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. పాత పింఛను విధానం కొనసాగించాలని మంగళవారం కలెక్టరేట్ వద్ద ఎస్టీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సుమారు ముప్పై ఏళ్లకు పైగా ప్రభుత్వ శాఖలో పనిచేసి, వృద్ధాప్యంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగికి ఆర్థిక సాయం, సామాజిక జీవన భద్రతగా ఉన్న పింఛను విధానాన్ని రద్దు చేసి, 2014 సెప్టెంబర్ నుంచి నూతన పింఛను విధానం తీసుకువచ్చారు. వేతనం, కరువు భత్యం నుంచి ప్రతి నెల 10 శాతం మినహాయింపు చేసి, వాటిని షేర్ మార్కెట్‌లో పెట్టి, వాటిని పదవీ విరమణ తరువాత ఇవ్వడం వల్ల ఉద్యోగులకు భద్రత లేకుండా పోతుందని వివరించారు. ఈ విధానం వల్ల రాష్ట్రంలో సుమారు 1.70 లక్షల మంది నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఈ వ్యవస్థ వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. నూతన పింఛను విధానం రద్దు చేసేంత వరకు న్యాయపోరాటాలు చేస్తామని వెల్లడించారు. రానున్న రోజుల్లో వీటిని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు మజ్జి మురళీబాబు, ప్రధాన కార్యదర్శి పేడాడ ప్రభాకరరావు, రాష్ట్ర బాధ్యులు సి.హెచ్.రామారావు, ఎస్.వి.రమణమూర్తి, మహిళా ప్రతినిధులు కరకవలస ఉమశ్రీ, గిరిజన విభాగం కన్వీనర్ పాలక పురుషోత్తం, సి.పి.ఎస్. నాయకులు జి.భాస్కర్, డి.పూర్ణచంద్రరావు, ఎ.సూర్యప్రకాశ్‌లు పాల్గొన్నారు.

వరదలపై అప్రమత్తంగా ఉండాలి

- కంతలు ఎప్పటికప్పుడు పూడ్చాలి
- కలెక్టర్ కె ధనుంజయరెడ్డి ఆదేశం

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఇటీవల జిల్లాలో వర్షాలు, వరదలు వచ్చే సమయంలో ప్రజలతోపాటు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కె.ధనుంజయరెడ్డి సూచించారు. వర్షాల వల్ల చెరువులు, కాలువల్లో కంతలు ఏర్పడితే తక్షణం పూడ్చివేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెండురోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల పంటలు, ప్రజలు, ఇల్లు ఇతర పరిస్థితులపై వ్యవసాయ, ఇంజినీరింగ్, రెవెన్యూ డివిజన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చెరువులు, కాలువలు కంతలు ఏర్పడితే వెంటనే వాటిని పూడ్చాలన్నారు. తోటపల్లి, మడ్డువలస, నారాయణపురం జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నారాయణపురం, వంశధార బ్యారేజీల వద్ద కూడా నీటి పరిమాణాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు. ఇరిగేషన్ అధికార్లు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, ఎప్పటికప్పుడు నివేదిక అందజేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు నష్టాలు జరిగితే రెండో పంట వేసుకోవడానికి 50 శాతం రాయితీతో విత్తనాలు సరఫరా చేయాలని ఆదేశించారు. జేసీ–2 పి.రజనీకాంతారావు మాట్లాడుతూ గ్రీవెన్సు, జన్మభూమి రోజువారీ వస్తున్న వినతులు వివరాలు 1100 యాప్‌లో 2900 వరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ బి.నగేష్, డీఆర్‌డీఏ పీడీ జి.సి.కిశోర్ కుమార్, ఆర్డీవోలు, ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాలనీలో అన్నదానం

గార: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పోర్టు కళింగ పట్నం పంచాయతీ ఎన్టీఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం అన్నదానం నిర్వహించారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 2 వేల మంది అన్న ప్రసాదం స్వీకరించారు. అంతకుముందు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

2న 'సత్య హరిశ్చంద్ర' నాటక ప్రదర్శన

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో బాపూజీ కళామందిరంలో సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటకం ప్రదర్శిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు చిట్టి వెంకటరావు, పొట్నూరు వెంకటరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు పన్నాల నర్సింహామూర్తిలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 215వ నెలవారీ కార్యక్రమంలో భాగంగా బూర్జ మండలం కళాకారులచే ఈ ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.

ఐదుగురు దళారులపై కేసులు నమోదు

పాతశ్రీకాకుళం: మండలంలోని ఉపరవాణా శాఖ కార్యాలయంలో దళారులుగా వ్యవహరిస్తున్న ఐదుగురు నకిలీ ఏజెంట్లపై ఉపరవాణా శాఖాధికారిణి సీహెచ్ శ్రీదేవి కేసులు నమోదు చేస్తూ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. వాహనచోదకులకు సంబంధించి ఎలాంటి పనులైనా తమ కార్యాలయం వద్దకే రావాలని ఆమె సూచించారు. ఏజెంట్లు, దళారులను నమ్మి సొమ్ములు పోగొట్టుకోవద్దని హితవుపలికారు.

తెలుగు కవుల్లో ప్రసిద్ధుడు నన్నెచోడుడు

శ్రీకాకుళం సిటీ: తెలుగు కవుల్లో ప్రసిద్ధుడు నన్నెచోడుడని డాక్టర్ సనపల నారాయణమూర్తి అన్నారు. ఉపనిషన్మందిరంలో మంగళవారం రాత్రి నన్నెచోడుని కవితా విలాసంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. నన్నెచోడుడు రాసిన వాటిలో కుమార సంభవం 12 అధ్యాయాలతో ప్రసిద్ధికెక్కిందన్నారు. కార్యక్రమంలో ఉపనిషన్మందిరం అధ్యక్షులు గుమ్మా నగేష్, పతంజలిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

గొంటివీధిలో సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాకుళం సిటీ: నగరంలో గొంటివీధిలో కొద్దిపాటి వర్షానికే రోడ్డు చిత్తడిగా మారుతోందని, కక్కడి సమస్యలను పలుమార్లు నగరపాలక సంస్థ కమిషనర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి ప్రయోజనం ఉండటం లేదని మాజీ కౌన్సిలర్ ఎంఏ రఫీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానికులతో కలిసి గొంటివీధిలో పర్యటించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట ఎంఆర్‌పీఎస్ నాయకులు గొంటి జగదీష్, ఎస్.వెంకటేష్, సిరాజుద్దీన్, ఎన్.రామకృష్ణ, ఎ.బుల్లిబాబు, ఇ.రాజేష్, ఉన్నారు.

పార్సిల్ రవాణాకు సహకరించండి

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీలో ఇటీవల ప్రవేశపెట్టిన పార్సిల్ రవాణా వ్యవస్థకు ప్రతి కార్మికుడూ సహకరించాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.రామకృష్ణ కోరారు. శ్రీకాకుళంలోని ఆర్టీసీ రెండో డిపో గ్యారేజీ ఆవరణలో కార్మికులతో ఈడీ రామకృష్ణ, రీజనల్ మేనేజర్ అప్పన్నలు గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్శిల్‌లు ఇచ్చి పుచ్చుకునేటపుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. సంస్థ లాభాల బాట పట్టాలంటే ఇంధన ఖర్చులు తగ్గించాలన్నారు. అనంతరం రెండవ డిపో అధికారులు, గ్యారేజీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీసీటీఎం కె.శ్రీనివాసరావు, రెండో డిపో మేనేజర్ నంబాళ్ల అరుణకుమారి, డీఈ బమ్మిడి రవికుమార్, పీఆర్‌ఓ బీఎల్‌పీ రావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు మానసికంగా సిద్ధంకావాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: విద్యార్థులు వ్యాయామాలు, క్రీడలకు అనువుగా మానసికంగా సిద్ధంగా ఉండేందుకు వ్యాయామోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంబేడ్కర్ వర్సిటీ సైకాలజీ ప్రొఫెసర్ కంచరన తారకరామారావు సూచించారు. జిల్లా విద్యాశాఖ సౌజన్యంతో జిల్లా వ్యాయామోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ ఆడిటోరియంలో జిల్లాస్థాయి పీడీ, పీఈటీల సెమినార్ కమ్ వర్క్‌షాప్ నిర్వహించారు. మంగళవారం స్పోర్ట్స్ సైకాలజీపై పీఈటీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బొడ్డేపల్లి దక్షిణామూర్తి, తేజ, సీనియర్ పీడీ కె.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

- గిడుగు రామ్మూర్తి పంతులుకు ఘన నివాళులు



శ్రీకాకుళం సిటీ: మాట్లాడుతున్న వక్తలు. చిత్రంలో కారా మాస్టర్ తదితరులు



గిడుగు విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు



శ్రీకాకుళం: శర్వాణీ విద్యాలయంలో మాట్లాడుతున్న సూరిబాబు

శ్రీకాకుళం సిటీ: తెలుగుభాషను బలోపేతం చేయడానికి విద్యార్థులందరూ కృషి చేయాలని ప్రముఖ రచయిత, కథానిలయం వ్యవస్థాపకుడు కాళీపట్నం రామారావు కోరారు. నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో మంగళవారం తెలుగుశాఖ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీరాములు, విశ్రాంత ఆంగ్ల అధ్యాపకుడు రెడ్డి శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ ఎంఆర్ జ్యోతి ఫ్రెడరిక్, తెలుగు విభాగాధిపతి జి.వి.మురళీమోహన్, శంకర నారాయణ పాల్గొన్నారు.

తెలుగుభాషకు పట్టం కట్టిన గిడుగు

శ్రీకాకుళం: తెలుగుభాషకు ముఖ్యంగా వాడుక భాషకు పట్టం కట్టిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అని శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బాబూరావు అన్నారు. కళాశాల తెలుగు విభాగం, ఎంఏ తెలుగు విద్యార్థులు మంగళవారం గిడుగు రామ్మూర్తి జయంతి సభ నిర్వహించారు. అనంతరం రామ్మూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.లచ్చన్న, ఆచార్య కేపీ సుబ్బారావు, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శర్వాణీ విద్యాలయంలో..

శ్రీకాకుళం: తెలుగు భాష తియ్యదనాన్ని, మాధుర్యాన్ని అందించిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అని శర్వాణి విద్యా సంస్థల అధినేత అంధవరపు సూరిబాబు అన్నారు. అరసవల్లి రోడ్డులోని శర్వాణి విద్యాలయంలో మంగళవారం గిడుగు రామ్మూర్తి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులు, హెచ్‌ఎం కె.రేఖ తదితరులు పాల్గొన్నారు.

గిడుగు కృషి మరువలేనిది

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తెలుగుభాష వికాసానికి గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి మరువలేనిదని జర్నలిస్టు సంఘాల నాయకులు కొనియాడారు. కొత్త వంతెన రోడ్డులోని గిడుగు రామ్మూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎల్రక్టానిక్ మీడియా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎస్.జోగినాయుడు, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంక్యాణ వేణుగోపాల్, వాకర్స్‌క్లబ్ గవర్నర్ జి.ఇందిరాప్రసాద్, సిటిజన్ ఫోరం అధ్యక్షుడు బరాటం కామేశ్వరరావు, క్షేత్ర ప్రచారాధికారి జి.కొండలరావు, ఏపీజేఏఫ్ జిల్లా అధ్యక్షుడు చింతపల్లి నాగభూషణరావు, జాప్ జిల్లా అధ్యక్షుడు సూరు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పరాయిభాషపై ఆధారపడవద్దు

గార: మాతృభాషను వీడి పరాయిభాషపై ఆధారపడవద్దని ఆడవరం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం భోగెల ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం పాఠశాలలో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శారద, సీఆర్‌పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తెరవే ఆధ్వర్యంలో..

శ్రీకాకుళం సిటీ: కొత్తబ్రిడ్జి సమీపంలోని గిడుగు రామ్మూర్తి విగ్రహానికి తెలుగు రచయితల వేదిక(తెరవే) ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెరవే అధ్యక్షుడు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమణమూర్తి, సభ్యులు పూడి జనార్దనరావు, చిరంజీవి పాల్గొన్నారు.

గాయత్రీ కళాశాలలో..

పాత శ్రీకాకుళం: తెలుగు భాషాభివృద్ధి జరగాలంటే తల్లిదండ్రులే బాధ్యత తీసుకోవాలని ఏయూ విశ్రాంత ఆచార్యులు కె.తమ్మారెడ్డి సూచించారు. మునసబుపేటలోని గాయత్రీ కాలేజ్ ఆఫ్ సైన్సు అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో తెలుగు శాఖ ఐక్యూ సంయుక్తంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు, విద్యాసంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు, తెలుగు విభాగాధిపతి భమిడిపాటి గౌరీశంకర్, ఐక్యూ సమన్వయకర్త అంపలం శ్రీనివాసబాబు, మధుసూదనరావు పాల్గొన్నారు.

గరిమెళ్ల ప్రెస్‌క్లబ్‌లో..

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి తెలుగుభాషకు చేసిన కృషి మరువలేనిదని ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు కొనియాడారు. నగరంలోని గరిమెల్ల ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా గిడుగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సత్యప్రసాద్, ఎన్.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

- అధికార పార్టీ నేతలపై మండిపడిన ఎంపీటీసీలు
- నిధులు మంజూరు చేయకపోవడంపై ఆగ్రహం



అధికారులను ప్రశ్నిస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు



వేదికపై ఉన్న ఎంపీపీ, అధికారులు

పాత శ్రీకాకుళం: శ్రీకాకుళం రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం వాడీవేడిగా సాగింది. అధికార పార్టీ నేతల తీరుపై వైఎస్సార్ సీపీకి చెందిన ఎంపీటీసీలు మండిపడ్డారు. మూడేళ్లుగా తమకు ఎటువంటి అభివృద్ధి పనులు కేటాయించకుండా ఉత్సవ విగ్రహాల్లాగా చూస్తున్నారని లంకాం ఎంపీటీసీ సభ్యుడు చల్లా రాజారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బిల్లుల మంజూరెప్పుడో..?

గృహ నిర్మాణ శాఖ సమీక్షలో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యులు, రాగోలు సర్పంచ్ యజ్జల గురుమూర్తి తదితరులు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక 950 ఇళ్లు మంజూరైతే వాటిలో 650 మాత్రమే పూర్తి చేయడం సిగ్గుచేటన్నారు. వివిధ స్థాయిల్లో ఉన్న వాటికి బిల్లులు మంజూరు కాకపోవడం శోచనీయమన్నారు. 60 ఇళ్లకు స్లాబ్‌లు వేసినా ఎందుకు బిల్లు ఇవ్వలేదని పొన్నాం సర్పంచ్ రాజేశ్వరి రామారావు ప్రశ్నించారు. దీనిపై ఎంపీడీఓ శైలజ స్పందిస్తూ ఇల్లు కట్టకుండా మధ్యలో ఆపేసిన వారికి నోటీసులు జారీ చేస్తామన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి నీరు చెట్టు పథకం కింద 39 పనులకు రూ.2కోట్ల 93లక్షలు మంజూరయ్యాయని, వాటిలో రూ.50లక్షలతో ఏడు పనులు పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. అనంతరం వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ, విద్యుత్‌శాఖ, ఎక్సైజ్ శాఖలపై సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ సమీక్షలో భాగంగా ఎంఈఓ కృష్ణారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టామని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ గొండు జగపతి, వైస్ ఎంపీపీ అసిరప్పడు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సహస్ర నాగవల్లీ దళార్చన



పూజలందుకుంటున్న గణనాథుడు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని పలు వినాయక మండపాలు, ఆలయాల్లో వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. మంగువారితోటలోని షోడశ(16) గణపతుల శాలాహారసహిత శ్రీసంపత్ వినాయక దేవాలయంలో గణనాథునికి సుప్రభాతసేవ, సహస్రనాగవల్లీ దళార్చన, లక్ష్మీ గణపతి మూలమంత్రపూర్వక హవనం, మహాహారతిని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు ఆరవల్లి మోహనకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆలయ ధర్మకర్త కొండా రాంబాబు దంపతులు, భక్తులు పాల్గొన్నారు. ఈ నెల 31న అష్టోత్తర ప్రతకలశ స్నపనం, సెప్టెంబర్ 1న లలితా సహస్రనామ పూర్వక కుంకుమార్చక కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.



మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికల్స్‌లో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనసభ సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, అయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, అయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికల్స్‌కు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషి

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టిన పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3

W s h



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico





17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Kharagpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



ఉరకలెత్తిన క్రీడోత్సాహం

- ఉత్సాహంగా జాతీయ క్రీడోత్సవ ర్యాలీ
- ర్యాలీని ప్రారంభించిన జేసీ చక్రధరబాబు
- తరలివచ్చిన క్రీడాకారులు, క్రీడాభిమానులు

శ్రీకాకుళం న్యూకాలనీ:

మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ క్రీడోత్సవ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. శ్రీకాకుళం జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహించారు. దీనిని జిల్లా జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఏటా ఆగస్టు 29వ తేదీన దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యమిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో స్టేడియాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీఇచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు జేసీ శుభాకాంక్షలు తెలిపారు.



క్రీడాజ్యోతితో జేసీ చక్రధరబాబు, డీఎస్పీ, డీఎస్‌డీఓ


ర్యాలీగా హాకీ ఆడుకుంటూ వస్తున్న క్రీడాకారులు

స్టేడియం వరకు జరిగిన ర్యాలీ

పాతబస్టాండ్ సమీపంలోని పొట్టి శ్రీరాములు జంక్షన్ వద్ద ప్రారంభమైన క్రీడా ర్యాలీ కళింగ రోడ్, వైఎస్ఆర్ సర్కిల్, పాలకొండ రోడ్ మీదుగా కోడిరామ్మూర్తి స్టేడియం వరకు జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ క్రీడలను జేసీ ప్రారంభించారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాసకుమార్ జాతీయ క్రీడల దినోత్సవ ప్రాముఖ్యత వివరించారు. క్రీడాకారులు ఫ్లెక్సీలను, ప్లకార్డులు ప్రదర్శించారు. పలు క్రీడాంశాల్లో క్రీడాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ ర్యాలీలో శ్రీకాకుళం డీఎస్పీ కె.భార్గవరావునాయుడు, సెట్‌శ్రీ సీఈఓ ఆర్ఎస్ ప్రసాదరావు, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బాబూరావు, అర్జున్‌రావురెడ్డి, వాసుదేవాచారి, మోహన్‌రాజు, డీఎస్ఏ కోచ్‌లు అప్పలనాయుడు, మాధురీలత, ఉమామహేశ్వరరావు, పీఈటీలు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లా సాఫ్ట్‌బాల్ జట్లు ఖరారు

- ఒంగోలులో సెప్టెంబర్ 1 నుంచి పోటీలు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా సబ్–జూనియర్ సాఫ్ట్‌బాల్ జట్లు ఖరారయ్యాయి. సెప్టెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు ప్రకాశం జిల్లా ఒంగోలు కేంద్రంగా ఇవి జరగబోతున్నాయి. 3వ ఏపీ రాష్ట్ర సబ్–జూనియర్ బాలబాలికల సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల జాబితాను జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు బడగల హరిధరరావు, ప్రధాన కార్యదర్శి ఎం.వి.రమణ వెల్లడించారు. ఈ పోటీలకు ఎంపికైన క్రీడాకారులంతా 31వ తేదీ ఉదయం 7 గంటలకు శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) రైల్వేస్టేషన్ వద్దకు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, నాలుగు పాస్‌ఫోటోలతో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 94410 11391(ఎం.వి.రమణ), 98668 84161(ఆనంద్ కిరణ్)నంబర్లలో సంప్రదించాలన్నారు.

జిల్లా జట్ల వివరాలు ఇలా ఉన్నాయి..

బాలురు జట్టు: ఎల్.సాయికుమార్, ఐ.లలిత్‌కుమార్, వి.గురుమూర్తి, ఐ.గోవింద్, ఐ.గౌరీశంకర్ (ఇప్పిలి), టి.శ్రీనివాసరావు, డి.భాస్కరరావు (తొగరాం), ఎస్.చంద్రశేఖర్, ఎం.సిద్ధార్థ, ఆర్.షన్ముఖ (మందస), బి.నరేష్ (నీలంపేట), ఆర్.చాణుక్య (కరవంజి), ఎస్.అనిల్ (అంపోలు), ఎస్.యుగంధర్ (కేశవరావుపేట), బి.కార్తీక్ (లావేరు), ఎం.హేమంత్‌కుమార్ (అల్లాడ). టి.అప్పలనాయుడు (జర్జంగి), ఎన్.సాయిరిజిత్ (శ్రీకాకుళం)

బాలికల జట్టు: జి.పావని, కె.తులసి, కె.సాయిలక్ష్మి, టి.అలేఖ్య, బి.వాగ్దేవి (తొగరాం), యు.హైమావతి, ఎల్.లిఖిత, కె.చరిత, దీప్తి, ఆర్.గీత, ఎస్.లావణ్య (మందస), టి.శిరీష, ఎల్.సౌజన్య, టి.సంధ్య, బి.దీక్షిత, ఐ.హేమలత (కరవంజ), ఎల్.కుమారి, పి.దేవి (ఇప్పిలి)లు ఎంపికైనవారిలో ఉన్నారు.

కాగా జిల్లా సాఫ్ట్‌బాల్ జట్లకు కోచ్, మేనేజర్లుగా ఎం.ఆనంద్‌కిరణ్ (అచ్చుతాపురం), ఎ.రాజ్‌కుమార్ (అల్లాడ), బి.మోహన్‌బాబు (నీలంపేట), రవికుమార్ మహంతి (మందస) వ్యవహరించనున్నారు.

జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు అంపైర్‌గా లాభాల



శ్రీకాకుళం న్యూకాలనీ: ఆల్ ఇండియా సబ్‌జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలకు న్యాయనిర్ణేతగా జిల్లాకు చెందిన సీనియర్ పీడీ లాభాల రవి నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ రఘుకిరణ్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ పోటీలు సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరగనున్నాయి. రవి ప్రస్తుతం శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలోని భైరి సింగుపురం జెడ్పీహెచ్‌స్కూల్ పీడీగా పనిచేస్తున్నారు. గతంలో 2010లో హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ బ్యాడ్మింటన్ టోర్నీతోపాటు జాతీయ, రాష్ట్రపోటీలకు అంపైర్‌గా, టెక్నికల్ సిబ్బందిగా వ్యవహరించారు. జాతీయ పోటీలకు రవి అంపైర్‌గా నియమితులవడంపై పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖరశర్మ, సర్పంచ్ జి.రమణమూర్తి నాయుడు, జిల్లా ఒలింపిక్‌సంఘం అధ్యక్షకార్యదర్శులు ధర్మాన కృష్ణదాస్, పి.సుందరరావు, జిల్లా బ్యాడ్మింటన్ సంఘ అధ్యక్షకార్యదర్శులు ఆర్.రాజేంద్రన్, సంపతిరావు సూరిబాబు, కె.సాగర్, పీఈటీ సంఘ అధ్యక్షులు ఎం.వి.రమణ, కార్యదర్శి ఎం.సాంబమూర్తి, రాజారావు, శేఖర్ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

'కళింగదళ్'లో జలకళ


కనువిందు చేస్తున్న జలాశయం

మందస: మందస మండలం, బుడార్సింగి పంచాయతీలోని గిరిజన ప్రాంతంలో ఉన్న కళింగదళ్ జలాశయంలో జలకళ ఉట్టిపడుతోంది. ఒడిశా కొండల్లో విస్తారంగా వర్షాలు పడుతుండడంతో రిజర్వాయర్‌లో నీరు పుష్కలంగా చేరింది. జలాశయంలో పరిమితి మించి నీరు చేరడంతో సర్ఫేస్(సపటా) మీదుగా పారుతోంది. తెల్లని నురగతో పారుతున్న నీటిని చేసేందుకు ప్రాంతీయులు తరలివస్తున్నారు. కళింగదళ్ మట్టిగట్టు మీద నుంచి ఒడిశా ఉన్న కొండలు, కోనలు, మేఘాలు, పచ్చని చెట్లను చూసి సందర్శకులు కొత్త అనుభూతికి లోనవుతున్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

- ఎంపీ రామ్మోహన్‌నాయుడు
- ముగిసిన మూడు రోజుల జాతీయ క్రీడోత్సవ పోటీలు

శ్రీకాకుళం న్యూకాలనీ: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ సాధ్యమని శ్రీకాకుళం ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు అన్నారు. జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడోత్సవ ముగింపు కార్యక్రమం జరిగింది. ఇందులో పాల్గొన్న ఎంపీ మాట్లాడుతూ.. ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో క్రీడాకారులు పోరాట స్ఫూర్తి, క్రీడాస్ఫూర్తి అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్‌కుమార్ క్రీడా పోటీల అంశాలను వివరించారు. అనంతరం స్విమ్మింగ్, బాక్సింగ్, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాల్లో గెలుపొందిన విజేతలకు ఎంపీ పతకాలు, మొమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ సంఘ జిల్లా కార్యదర్శి పి.సుందరరావు, పీఈటీ సంఘ అధ్యక్షులు ఎం.వి.రమణ, స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కాంతారావు, స్విమ్మింగ్ కోచ్, డీఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు. ఉదయం జరిగిన క్రీడా పోటీలు కోలాహలంగా సాగాయి. చిరుజల్లులలోనూ క్రీడాకారులు రెట్టించిన ఉత్సాహంతో పోటీల్లో పాల్గొన్నారు.


విజేతలకు మొమెంటోను అందజేస్తున్న ఎంపీ

విజేతలు వీరే..

కబడ్డీ బాలుర విభాగంలో శారద విద్యానికేతన్ విజేతగా, సింగుపురం జెడ్పీహెచ్‌స్కూల్ రన్నరప్‌గా నిలిచాయి. కబడ్డీ బాలికల విభాగంలో జెడ్పీహెచ్‌స్కూల్ మందరాడ విజేతగా, జెడ్పీహెచ్‌స్కూల్ సింగుపురం రన్నరప్‌గా నిలిచాయి. వాలీబాల్ బాలబాలికల రెండు విభాగాల్లోను జెడ్పీహెచ్‌స్కూల్ మందరాడ జట్లు విజేతలుగా నిలిచాయి. శ్రీకాకుళం, సంతకవిటి రన్నరప్‌లతో సరిపెట్టుకున్నాయి. హాకీలో కోడి రామ్మూర్తి స్టేడియం జట్లు విజేతగా, ఆర్ట్స్ కళాశాల జట్లు రన్నరప్‌గా నిలిచాయి. స్విమ్మింగ్‌లో ఎస్.సాయితనూజ్ నాయుడు నాలుగు పతకాలతో సత్తాచాటాడు.

కేజీబీవీల్లో సీసీ విధానంలో విద్యాబోధన

లావేరు: కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో సీసీ విధానంలో విద్యా బోధన చేయాలని రాజీవ్ విద్యామిషన్ ప్రాజెక్టు అధికారి ఎస్.త్రినాథరావు తెలిపారు. మండలంలోని మురపాక గ్రామంలో గల కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం జిల్లాలోని 32 కేజీబీవీల ప్రత్యేకాధికారులు, అకౌంటెంట్‌లు, ఏఎన్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఇందులో ఆర్వీఎం పీవో మాట్లాడుతూ 8, 9, 10 తరగతులకు సీసీ మోడల్స్‌లోనే విద్యాబోధన చేయాలన్నారు. బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బాలికలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా స్పందించాలన్నారు. పాఠశాలలకు వచ్చిన నిధుల వినియోగంలో అవకతవకలకు పాల్పడితే చర్యలు ఉంటాయన్నారు. సమావేశంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారి భారతి, ఏఎంవో యోగానంద్, మురపాక కేజీబీవీ ప్రత్యేకాధికారిణి ఎస్ హైమావతి, ఆర్వీఎం సీఎంవో, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నిర్వాసితుల సమాచారం

- జేసీ చక్రధరబాబు

హిరమండలం: వంశధార నిర్వాసితుల పూర్తి సమాచారం, ఇప్పటివరకు చెల్లించిన పరిహార, ప్యాకేజీలను ఆన్‌లైన్ లో పొందుపరుస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధరబాబు వెల్లడించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2005 నుంచి 2017 వరకు వంశధార నిర్వాసితులకు ఇచ్చిన అన్ని రకాల పరిహారాల సమాచారాన్ని డిజిటల్ విధానంలో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతున్నామన్నారు. వీటి నమోదు ప్రక్రియను ప్రత్యేక సిబ్బందితో వేగవంతం చేస్తున్నామన్నారు. నిర్వాసితుల కోసం శనివారాల్లో నిర్వహించిన గ్రీవెన్సుసెల్‌కు వచ్చిన దరఖాస్తుల్లో 135 అర్హులుగా గుర్తించి పరిహారాలు మంజూరు చేశామన్నారు. నిర్వాసిత గ్రామాల్లో 350 కట్టడాలకు మాత్రమే నష్టపరిహారాలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈనెల 30వ తేదీ బుధవారం పాలకొండ ఆర్డీవో కార్యాలయంలో నష్ట పరిహారం చెల్లించేందుకు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. వీరికి 30శాతం అదనంగా చెల్లించే అవకాశం ఉందన్నారు. దీనికి హాజరుకాలేకపోయిన వారు సెప్టెంబర్ 9న జరిగే లోక్ అదాలత్‌కు హాజరవ్వాలన్నారు. వంశధార నిర్వాసిత పంచాయతీల డీనోటిఫికేషన్‌పై చర్యలు చేపడుతున్నామన్నారు. ఇకపై అన్ని శాఖల రికార్డులు, నిర్వాసితుల అడ్రసులను పునరావాస కాలనీల పేరుమీదే గుర్తిస్తామన్నారు. త్వరలో క్రమ పద్ధతిలో నిర్వాసితుల తరలింపు ప్రక్రియ చేపడుతామన్నారు. పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాల మరమ్మతులకు రూ.4.50కోట్లు మంజూరు చేశామన్నారు. జిల్లాలో ఉన్న నాగావళి, వంశధార నదుల అనుసంధానం మార్చి 24కి పూర్తిచేస్తామన్నారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని జేసీ తెలిపారు. సెప్టెంబర్ 22 వరకు నిర్వహిస్తామన్నారు.

యోగా పోటీలకు జిల్లా విద్యార్థుల ఎంపిక

ఇచ్ఛాపురం: మహారాష్ట్ర నాశిక్‌లో సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీలకు జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇచ్ఛాపురంలోని స్వర్ణభారతి విద్యాసంస్థలకు చెందిన తిప్పన కార్తిక్, బర్లసుధీర్ అండర్–10 నుంచి 15 లోపు, అండర్–15 నుంచి అండర్–20 విభాగంలో పోటీపడుతున్నారు. వీరితోపాటు పఠాన్ ఈశ్వర్(ప్రభుత్వ ఉన్నత పాఠశాల), యోగాలో శిక్షణ ఇస్తున్న శ్రీకాంత్ మహంతి, ని మంగళవారం పాఠశాలలో సిబ్బంది అభినందించారు. ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయాన్ని పాఠశాల చైర్మన్ తులసీదాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండా శంకర్, నీలాపు డిల్లీ, పీఈటీలు జానీ, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాలనీలో అన్నదానం

గార: వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పోర్టు కళింగ పట్నం పంచాయతీ ఎన్టీఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం అన్నదానం నిర్వహించారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 2 వేల మంది అన్న ప్రసాదం స్వీకరించారు. అంతకుముందు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

2న 'సత్య హరిశ్చంద్ర' నాటక ప్రదర్శన

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో బాపూజీ కళామందిరంలో సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటకం ప్రదర్శిస్తున్నట్టు అధ్యక్ష, కార్యదర్శులు చిట్టి వెంకటరావు, పొట్నూరు వెంకటరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు పన్నాల నర్సింహామూర్తిలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 215వ నెలవారీ కార్యక్రమంలో భాగంగా బూర్జ మండలం కళాకారులచే ఈ ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.

ఐదుగురు దళారులపై కేసులు నమోదు

పాతశ్రీకాకుళం: మండలంలోని ఉపరవాణా శాఖ కార్యాలయంలో దళారులుగా వ్యవహరిస్తున్న ఐదుగురు నకిలీ ఏజెంట్లపై ఉపరవాణా శాఖాధికారిణి సీహెచ్ శ్రీదేవి కేసులు నమోదు చేస్తూ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. వాహనచోదకులకు సంబంధించి ఎలాంటి పనులైనా తమ కార్యాలయం వద్దకే రావాలని ఆమె సూచించారు. ఏజెంట్లు, దళారులను నమ్మి సొమ్ములు పోగొట్టుకోవద్దని హితవుపలికారు.

తెలుగు కవుల్లో ప్రసిద్ధుడు నన్నెచోడుడు

శ్రీకాకుళం సిటీ: తెలుగు కవుల్లో ప్రసిద్ధుడు నన్నెచోడుడని డాక్టర్ ననపల నారాయణమూర్తి అన్నారు. ఉపనిషన్మందిరంలో మంగళవారం రాత్రి నన్నెచోడుని కవితా విలాసంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. నన్నెచోడుడు రాసిన వాటిలో కుమార సంభవం 12 అధ్యాయాలతో ప్రసిద్ధికెక్కిందన్నారు. కార్యక్రమంలో ఉపనిషన్మందిరం అధ్యక్షులు గుమ్మా నగేష్, పతంజలిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

గొంటివీధిలో సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాకుళం సిటీ: నగరంలో గొంటివీధిలో కొద్దిపాటి వర్షానికే రోడ్డు చిత్తడిగా మారుతోందని, కక్కుడి సమస్యలను పలుమార్లు నగరపాలక సంస్థ కమిషనర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి ప్రయోజనం ఉండటం లేదని మాజీ కౌన్సిలర్ ఎంఏ రఫీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానికులతో కలిసి గొంటివీధిలో పర్యటించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట ఎంఆర్‌పీఎస్ నాయకులు గొంటి జగదీష్, ఎస్.వెంకటేష్, సిరాజుద్దీన్, ఎన్.రామకృష్ణ, ఎ.బుల్లిబాబు, ఇ.రాజేష్, ఉన్నారు.

పార్సిల్ రవాణాకు సహకరించండి

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీలో ఇటీవల ప్రవేశపెట్టిన పార్సిల్ రవాణా వ్యవస్థకు ప్రతి కార్మికుడూ సహకరించాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.రామకృష్ణ కోరారు. శ్రీకాకుళంలోని ఆర్టీసీ రెండో డిపో గ్యారేజీ ఆవరణలో కార్మికులతో ఈడీ రామకృష్ణ, రీజనల్ మేనేజర్ అప్పన్నలు గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్శిల్‌లు ఇచ్చి పుచ్చుకునేటపుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. సంస్థ లాభాల బాట పట్టాలంటే ఇంధన ఖర్చులు తగ్గించాలన్నారు. అనంతరం రెండవ డిపో అధికారులు, గ్యారేజ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీసీటీఎం కె.శ్రీనివాసరావు, రెండో డిపో మేనేజర్ నంబాళ్ల అరుణకుమారి, డీఈ బమ్మిడి రవికుమార్, పీఆర్ఓ బీఎల్‌పీ రావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు మానసికంగా సిద్ధంకావాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: విద్యార్థులు వ్యాయామాలు, క్రీడలకు అనువుగా మానసికంగా సిద్ధంగా ఉండేందుకు వ్యాయామోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంబేద్కర్ వర్సిటీ సైకాలజీ ప్రొఫెసర్ కంచరన తారకరామారావు సూచించారు. జిల్లా విద్యాశాఖ సౌజన్యంతో జిల్లా వ్యాయామోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆడిటోరియంలో జిల్లాస్థాయి పీడీ, పీఈటీల సెమినార్ కమ్ వర్క్‌షాప్ నిర్వహించారు. మంగళవారం స్పోర్ట్స్ సైకాలజీపై పీఈటీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బొడ్డేపల్లి దక్షిణామూర్తి, తేజ, సీనియర్ పీడీ కె.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

- గిడుగు రామ్మూర్తి పంతులుకు ఘన నివాళులు



శ్రీకాకుళం సిటీ: మాట్లాడుతున్న వక్తలు. చిత్రంలో కారా మాస్టార్ తదితరులు



గిడుగు విగ్రహానికి పూలమాల వేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు



శ్రీకాకుళం: శర్వాణీ విద్యాలయంలో మాట్లాడుతున్న సూరిబాబు

శ్రీకాకుళం సిటీ: తెలుగుభాషను బలోపేతం చేయడానికి విద్యార్థులందరూ కృషి చేయాలని ప్రముఖ రచయిత, కథానిలయం వ్యవస్థాపకుడు కాళీపట్నం రామారావు కోరారు. నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో మంగళవారం తెలుగుశాఖ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీరాములు, విశ్రాంత ఆంగ్ల అధ్యాపకుడు రెడ్డి శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ ఎంబార్ జ్యోతి ఫ్రెడరిక్, తెలుగు విభాగాధిపతి జి.వి.మురళీమోహన్, శంకర నారాయణ పాల్గొన్నారు.

తెలుగుభాషకు పట్టం కట్టిన గిడుగు

శ్రీకాకుళం: తెలుగుభాషకు ముఖ్యంగా వాడుక భాషకు పట్టం కట్టిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అని శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బాబూరావు అన్నారు. కళాశాల తెలుగు విభాగం, ఎంఏ తెలుగు విద్యార్థులు మంగళవారం గిడుగు రామ్మూర్తి జయంతి సభ నిర్వహించారు. అనంతరం రామ్మూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.లచ్చన్న, ఆచార్య కేపీ సుబ్బారావు, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శర్వాణీ విద్యాలయంలో..

శ్రీకాకుళం: తెలుగు భాష తియ్యదనాన్ని, మాధుర్యాన్ని అందించిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అని శర్వాణి విద్యా సంస్థల అధినేత అంధవరపు సూరిబాబు అన్నారు. అరసవల్లి రోడ్డులోని శర్వాణి విద్యాలయంలో మంగళవారం గిడుగు రామ్మూర్తి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులు, హెచ్ఎం కె.రేఖ తదితరులు పాల్గొన్నారు.

గిడుగు కృషి మరువలేనిది

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తెలుగుభాష వికాసానికి గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి మరువలేనిదని జర్నలిస్టు సంఘాల నాయకులు కొనియాడారు. కొత్త వంతెన రోడ్డులోని గిడుగు రామ్మూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎల్రక్టానిక్ మీడియా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎస్.జోగినాయుడు, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంక్యాణ వేణుగోపాల్, వాకర్స్‌క్లబ్ గవర్నర్ జి.ఇందిరాప్రసాద్, సిటిజన్ ఫోరం అధ్యక్షుడు బరాటం కామేశ్వరరావు, క్షేత్ర ప్రచారాధికారి జి.కొండలరావు, ఏపీజేఏఫ్ జిల్లా అధ్యక్షుడు చింతపల్లి నాగభూషణరావు, జాప్ జిల్లా అధ్యక్షుడు సూరు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పరాయిభాషపై ఆధారపడవద్దు

గార: మాతృభాషను వీడి పరాయిభాషపై ఆధారపడవద్దని ఆడవరం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం భోగెల ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం పాఠశాలలో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.శారద, సీఆర్‌పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తెరవే ఆధ్వర్యంలో..

శ్రీకాకుళం సిటీ: కొత్తబ్రిడ్జి సమీపంలోని గిడుగు రామ్మూర్తి విగ్రహానికి తెలుగు రచయితల వేదిక(తెరవే) ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెరవే అధ్యక్షుడు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమణమూర్తి, సభ్యులు పూడి జనార్దనరావు, చిరంజీవి పాల్గొన్నారు.

గాయత్రీ కళాశాలలో..

పాత శ్రీకాకుళం: తెలుగు భాషాభివృద్ధి జరగాలంటే తల్లిదండ్రులే బాధ్యత తీసుకోవాలని ఏయూ విశ్రాంత ఆచార్యులు కె.తమ్మారెడ్డి సూచించారు. మునసబుపేటలోని గాయత్రీ కాలేజ్ ఆఫ్ సైన్సు అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో తెలుగు శాఖ ఐక్యూ సంయుక్తంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు, విద్యాసంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు, తెలుగు విభాగాధిపతి భమిడిపాటి గౌరీశంకర్, ఐక్యూ సమన్వయకర్త అంపలం శ్రీనివాసబాబు, మధుసూదనరావు పాల్గొన్నారు.

గరిమెళ్ల ప్రెస్‌క్లబ్‌లో..

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి తెలుగుభాషకు చేసిన కృషి మరువలేనిదని ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు కొనియాడారు. నగరంలోని గరిమెళ్ల ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా గిడుగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సత్యప్రసాద్, ఎన్.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

- అధికార పార్టీ నేతలపై మండిపడిన ఎంపీటీసీలు
- నిధులు మంజూరు చేయకపోవడంపై ఆగ్రహం



అధికారులను ప్రశ్నిస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు



వేదికపై ఉన్న ఎంపీపీ, అధికారులు

పాత శ్రీకాకుళం: శ్రీకాకుళం రూరల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం వాడీవేడిగా సాగింది. అధికార పార్టీ నేతల తీరుపై వైఎస్సార్ సీపీకి చెందిన ఎంపీటీసీలు మండిపడ్డారు. మూడేళ్లుగా తమకు ఎటువంటి అభివృద్ధి పనులు కేటాయించకుండా ఉత్సవ విగ్రహాల్లాగా చూస్తున్నారని లంకాం ఎంపీటీసీ సభ్యుడు చల్లా రాజారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బిల్లుల మంజూరెప్పుడో..?

గృహ నిర్మాణ శాఖ సమీక్షలో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యులు, రాగోలు సర్పంచ్ యజ్జల గురుమూర్తి తదితరులు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక 950 ఇళ్లు మంజూరైతే వాటిలో 650 మాత్రమే పూర్తి చేయడం సిగ్గుచేటన్నారు. వివిధ స్థాయిల్లో ఉన్న వాటికి బిల్లులు మంజూరు కాకపోవడం శోచనీయమన్నారు. 60 ఇళ్లకు స్లాబులు వేసినా ఎందుకు బిల్లు ఇవ్వలేదని పొన్నాం సర్పంచ్ రాజేశ్వరి రామారావు ప్రశ్నించారు. దీనిపై ఎంపీడీఓ శైలజ స్పందిస్తూ ఇల్లు కట్టకుండా మధ్యలో ఆపేసిన వారికి నోటీసులు జారీ చేస్తామన్నారు. నీటిపారుదల శాఖకు సంబంధించి నీరు చెట్టు పథకం కింద 39 పనులకు రూ.2కోట్ల 93లక్షలు మంజూరయ్యాయని, వాటిలో రూ.50లక్షలతో ఏడు పనులు పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. అనంతరం వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ, విద్యుత్‌శాఖ, ఎక్సైజ్ శాఖలపై సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ సమీక్షలో భాగంగా ఎంఈఓ కృష్ణారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టామని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ గొండు జగపతి, వైస్ ఎంపీపీ అసిరప్పడు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సహస్ర నాగవల్లీ దళార్చన



పూజలందుకుంటున్న గణనాథుడు

శ్రీకాకుళం సిటీ: నగరంలోని పలు వినాయక మండపాలు, ఆలయాల్లో వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. మంగువారితోటలోని షోడశ(16) గణపతుల శాలాహారసహిత శ్రీసంపత్ వినాయక దేవాలయంలో గణనాథునికి సుప్రభాతసేవ, సహస్రనాగవల్లీ దళార్చన, లక్ష్మీ గణపతి మూలమంత్రపూర్వక హవనం, మహాహారతిని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు ఆరవల్లి మోహనకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆలయ ధర్మకర్త కొండా రాంబాబు దంపతులు, భక్తులు పాల్గొన్నారు. ఈ నెల 31న అష్టోత్తర ప్రతకలశ స్నపనం, సెప్టెంబర్ 1న లలితా సహస్రనామ పూర్వక కుంకుమార్చక కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.